# ప్రజాశక్తి

గురువారం 12 సెప్టెంబర్ 2024

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి


### గెడ్డలు, చెరువుల ఆక్రమణలపై

# త్వరలో నోటీసులు

- మధురవాడ, రుషికొండ, ఎండాడల్లో అత్యధికం
- ఇప్పటికే గుర్తించిన ఎన్‌జిటి
- విశాఖలో హైడ్రా తరహా చర్యలకు పలువురు డిమాండ్

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో**

విశాఖలో గెడ్డలు, చెరువుల ఆక్రమణలపై త్వరలో నోటీసులు రానున్నాయి. ఈ మహా నగరంలో భూ ఆక్రమణలు తవ్వుతున్న కొద్దీ బయట పడతాయన్న సంగతి తెలిసిందే. గడిచిన పదేళ్లలో చెరువులు, గెడ్డలు, వాగులు, ప్రభుత్వ పోరంబోకు భూములు ఇలా అనేకం కబ్జారాయుళ్ల పాలిట పడి ఆ స్థలాల్లో భవంతులు వెలిశాయి. ఈ నేపథ్యంలో హైడ్రా తరహా చర్యలు విశాఖకు సైతం అవసరమనే భావన సర్వత్రా బలపడుతోంది. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హెచ్‌వైడిఆర్ఎ) వంటి వ్యవస్థ జివిఎంసికి ఉండాలన్నది పలువురు డిమాండ్‌గా వినిపిస్తోంది. ఏళ్ల తరబడి భూ కబ్జాలు కొనసాగుతున్నా వాటిపై నిర్దిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు విశాఖ జిల్లా అధికార యంత్రాంగానికి లేవనే చెప్పాలి. సిపిఎం, పౌర హక్కుల సంఘాలు భూ దురాక్రమణలపై నిరంతర కార్యక్రమాలు చేపడుతూ రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తున్నా అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారు. కబ్జాలు రుషికొండ, మధురవాడ, ఎండాడ ప్రాంతాల్లో అధికంగా ఉన్నాయి.

ఇదిలా ఉండగా, సర్వే నెంబర్లతో సహా ఎక్కడెక్కడ ఏయే రకాల భూములు, చెరువులు, గెడ్డలు ఆక్రమణకు గురయ్యాయన్న అంశాన్ని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) సదరన్ బెంచ్ (చెన్నయ్) తాజాగా స్వీకరించినట్లు ఎన్‌జిటి సెక్రటరీ ఎం.శ్యాం ప్రసాద్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. విజయవాడ వరదల బీభత్సం కారణంగా ఆక్రమణల తొలగింపు చర్యల కోసం ప్రభుత్వం, రెవెన్యూ నోటీసులు ఇవ్వడంలో జాప్యం జరిగిందని, త్వరలోనే నోటీసులు రానున్నాయని వెల్లడించారు.

**ఎండాడ, రుషికొండల్లో ఆక్రమణలపై ఫిర్యాదులు**

సర్వే నెంబరు 41-6లో 0.53 సెంట్లు గెడ్డ, 44లో ఎకరా 46 సెంట్లు గోర్జు, 43లో 4.43 ఎకరాలు వాక చెరువు, 58/7లో 38 సెంట్లు కాలువ, 61లో 65 సెంట్లు మెరకు వాగు, 67లో ఎకరా 62 సెంట్లు చెరువు గర్భం, సర్వే నెంబరు 100లో మూడు ఎకరాలు వాగు, 99/6లో 52 సెంట్లు వాగు, 141లో 61 సెంట్లు వాగు, 150లో 94 సెంట్లు గెడ్డ, 153/3లో 80 సెంట్లు వాగు, 84, 85ల్లో 60 సెంట్లు వాగు, 89లో ఎకరా 54 సెంట్లు వాగు ఎండాడ సర్వే నెంబరులో దురాక్రమణకు గురైనట్లు ఎన్‌జిటికి ఫిర్యాదులు వెళ్లాయి.

ఇక రుషికొండ విషయాని కొస్తే...సర్వే నెంబరు 3/2లో 42 సెంట్లు, 4/7లో 20 సెంట్లు, 28లో 2.26 ఎకరాలు గెడ్డలు కబ్జాకు గురైనట్లు తెలుస్తోంది. అలాగే 30/12లో 23 సెంట్లు, 14లో17 సెంట్లు, 42/6లో 79 సెంట్లు, 43/8లో 77 సెంట్లు, 43/12లో 75 సెంట్లు మేర గెడ్డల్లో ఆక్రమణలు ఉన్నట్టు ఫిర్యాదులు అందాయి. సర్వే నెంబరు 45లో మిగతా 2లో..

ఆందోళన చేపట్టిన సిపిఎం జిల్లా నాయకులు అప్పలరాజు, పలు పార్టీల నాయకులు, నిర్వాసితులు

## పరిహారం చెల్లించాకే పనులు చేపట్టండి

**వైజాగ్ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితుల ఆందోళన**

**ప్రజాశక్తి - నక్కపల్లి :** వైజాగ్ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం సేకరించిన భూములకు సంబంధించి 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించే వరకు పనులు చేపట్టవద్దని పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, నిర్వాసితులు తేల్చిచెప్పారు. చందనాడ రెవెన్యూ భూముల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం ఎపిఐఐసి అధికారుల ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ జెసిబితో బుధవారం పనులను స్థానికంగా ప్రారంభించారు. ఆ పనులను నిర్వాసితులు అడ్డుకుంటారన్న ముందస్తు సమాచారంతో సిఐలు కుమారస్వామి, అప్పన్న, సన్నిబాబుల ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. అయినప్పటికీ బెదరక సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైసిపి నాయకులు వీసం రామకృష్ణ, చందనాడ సర్పంచ్ భర్త తళ్ల భార్గవ్, ఎంపిటిసి సభ్యులు గంటా తిరుపతిరావు, రైతు నాయకులు అప్పలస్వామి తదితరులు నిర్వాసితులతో కలిసి పనులు అడ్డగించేందుకు తరలివచ్చారు. పనులు చేసే ప్రదేశంలో బైఠాయించి పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించి ముందుకు వెళ్తున్నారని మండిపడ్డారు. సర్వస్వాన్ని కోల్పోయిన నిర్వాసితులను మిగతా 2లో..

### చాకలి ఐలమ్మకు కెవిపిఎస్ నివాళి

వార్త 4లో..

### అభయ దోషులను కఠినంగా శిక్షించాలి

వార్త 2లో..

### కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

వార్త 7లో..

## మెడ్‌టెక్ విశ్వవిద్యాలయాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

- పిపిపికి ఇవ్వడం తగదు
- కలెక్టర్‌కు సిపిఎం వినతి

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్**

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సమీపంలో నడుపూరు, పెదగంట్యాడ వద్ద గల ఎపి మెడ్‌టెక్ జోన్‌లో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ విశ్వ విద్యాలయాన్ని పిపిపి విధానంలో కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆ వర్సిటీలో ఉన్నత విద్యా కోర్సుల్లో అడ్మిషన్లు ప్రారంభించే కృషి జరగడం మంచిదేనని, అయితే విశ్వ విద్యాలయాన్ని ప్రభుత్వ - ప్రయివేటు భాగస్వామ్యంలో నిర్వహించాలని ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు.

దీనిలో నిర్వహించేవి అత్యంత ఖరీదైన కోర్సులని పేర్కొన్నారు. పిపిపి విధానమైతే సామాన్యులు దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు లక్షల రూపాయలు ఫీజులు కట్టలేక ఆ యూనివర్శిటీ విద్యకు దూరం కావడమేగాక ఉద్యోగ అవకాశాలను కోల్పోయే ప్రమాదముందన్నారు.

మెడ్‌టెక్ కోసం నడుపూరు, పెదగంట్యాడకు చెందిన వందలాది మంది రైతులు సుమారు 275 ఎకరాల భూములను ఇచ్చారన్నారు. ఆ భూములు ప్రజలవని, విశ్వ విద్యాలయం నిర్మాణ వ్యయం ప్రజలదని తెలిపారు. వైద్య పరికరాల తయారీలో అంతర్జాతీయ స్థాయిని అందుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆ విశ్వ విద్యాలయంలో పరిశోధన, శిక్షణ, ఉద్యోగాలు సామాన్యులకు సైతం అందుబాటులో ఉన్నపుడే ప్రభుత్వ కృషికి ఫలితముంటుందని అన్నారు.

దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే కలుగజేసుకొని గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ యూనివర్సిటీని పిపిపి విధానంలోకాక ప్రభుత్వమే నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సత్యనారాయణ పార్థివదేహం

## సాయిరాం పార్లర్ సత్యనారాయణ కన్నుమూత

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** హోటల్ రంగంలో విశాఖ నగరంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయిరాం పార్లర్ అధినేత తాళ్లూరి సత్యనారాయణ (59) ఆకస్మికంగా బుధవారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో కన్నుమూశారు. ఆయన మృతితో విశాఖలోని ఆతిథ్య రంగం మూగబోయింది. వ్యాపార, సేవా రంగాల్లో వేలాది మందికి ఉపాధి కల్పించిన మిగతా 2లో..

## తిరుపతి - శ్రీకాకుళం రోడ్ ఎక్స్‌ప్రెస్ రద్దు

**ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ :** ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేర్ డివిజన్‌లో సాంకేతిక సమస్యల కారణంగా 07440 తిరుపతి - శ్రీకాకుళం రోడ్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 6 నుంచి డిసెంబర్ 1 వరకు రద్దు చేశారు. 07441 శ్రీకాకుళం రోడ్ - తిరుపతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 7 నుంచి డిసెంబర్ 2 వరకు రద్దు చేశారు.

**కెకె లైన్‌లో కోచింగ్ రైళ్ల నియంత్రణ**

కెకె లైన్‌లోని బచేలి - కిరండూల్ ప్రాంతంలో భారీ వర్షాల కారణంగా ఆ మార్గంలో నడిచే కోచింగ్ రైళ్లని షార్ట్ టర్మినేట్ చేశారు. ఈ క్రమంలో 08551 విశాఖపట్నం - కిరండూల్ ప్యాసింజర్, 18514 విశాఖపట్నం - కిరండూల్ ఎక్స్‌ప్రెస్‌లను సెప్టెంబర్ 12 నుంచి 18 వరకు దంతెవాడలో షార్ట్ టర్మినేట్ చేయనున్నారు. కావున 08552 కిరండూల్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్, 18513 కిరండూల్ - విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 13 నుండి 19 వరకు కిరండూల్‌కు బదులుగా దంతెవాడ నుంచి బయలుదేరుతాయి.

**ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - సంత్రాగచ్చి మధ్య ప్రత్యేక రైళ్లు**

ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - సంత్రాగచ్చి మధ్య ప్రత్యేక రైలును నడపాలని రైల్వే నిర్ణయించింది. ఈ క్రమంలో 06077 ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - సంత్రాగచ్చి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 21 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారం రాత్రి 23:45 గంటలకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు మధ్యాహ్నం 13:54 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 13:59 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 07:15 గంటలకు సంత్రాగచ్చి చేరుకుంటుంది. 06078 సంత్రాగచ్చి - ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ సెప్టెంబర్ 23 నుండి డిసెంబర్ 2 వరకు ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు సంత్రాగచ్చి నుండి బయలుదేరి ఆదివారం అర్ధరాత్రి 1:48 గంటలకు దువ్వాడ చేరుకొని మరలా 01:50 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 15:30 గంటలకు ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్‌కు చేరుకుంటుంది.

## మొదటి పేజీ తరువాయి..

### త్వరలో నోటీసులు

3 ఎకరాల 10 సెంట్లు గెడ్డ, 48లో ఎకరా 91 సెంట్లు గెడ్డ, 50/6లో 81 సెంట్ల గోర్జు, 51/10లో 81, 53/16లో 62, 56/12లో 33, 58/1లో 21 సెంట్లు చొప్పున గెడ్డలు కబ్జాలో ఉన్నాయి. పైన తెలిపిన ఎండాడ, రుషికొండల్లో 13.39 ఎకరాలు కబ్జారాయుళ్ల చేతుల్లో ఉన్నట్లు గుర్తించారు.

**మధురవాడలోనూ ఆక్రమణలు**

ఈ ప్రాంతంలో 82.75 ఎకరాల వాగులు, కోనేరు సత్రాలు, చెరువులు దురాక్రమణకు గురయ్యాయని ఎన్‌జిటికి ఫిర్యాదులు చెబుతున్నాయి. ప్రధానంగా 9-2 సర్వే నెంబరులో ఎకరా 58 సెంట్లు వాగు, 13లో 7.42 ఎకరాల సత్రం కోనేరు, 30/5లో 3.06 ఎకరాలు, 31/3లో 4.31 ఎకరాల వాగులు సహా 61లో 4.80 ఎకరాలు, సర్వే నెంబరు 228లో 25.53 ఎకరాలు పెద్ద చెరువు కబ్జాకోరుల చేతుల్లో ఉన్నట్టు తెలుస్తోంది. 289 సర్వే నెంబరులో 3.20 ఎకరాలు వాగు, 291/2లో 2.88 ఎకరాలు, 299లో 3.39 ఎకరాలు, 321లో 9.34 ఎకరాల వాగు కబ్జాకు గురైంది.

### పరిహారం చెల్లించాకే పనులు చేపట్టండి

ఏ విధంగా ఆదుకుంటారో, పునరావాసం ఎక్కడ కల్పిస్తారో, ఆర్‌ఆర్ ప్యాకేజీ, 18 ఏళ్లు నిండిన వారికి ఏ విధంగా పరిహారం చెల్లిస్తారో ఇవేమీ తెలియజేయకుండా, పరిహారం చెల్లించకుండా పనులు ఎలా చేపడతారని ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించకుండా పనులు చేపట్టడం తగదన్నారు. చందనాడ రెవెన్యూ పరిధిలో డి పట్టా, సాగుదారులకు ఇంకా పరిహారం చెల్లించాల్సి ఉందని తెలిపారు. దళితుల గుల్ల బట్టీలకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూములు స్వాధీనం చేసుకుంటున్న సంవత్సరాన్ని కటాఫ్ తేదీగా పరిగణించి, అప్పటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ రూ.25 లక్షలు, నిర్వాసితులందరికీ 15 లక్షల ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులు కోరినచోట పునరావాసం కల్పించాలన్నారు. తమను కాదని పనులు చేపడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. బల్క్ డ్రగ్ పరిశ్రమ ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేశారు

తహశీల్దార్ అంబేద్కర్ ఆ ప్రదేశానికి వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. ఈ నెల 17న హోం మంత్రి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సమక్షంలో సమావేశం ఉందని, సమస్యలు ఉంటే వారి దృష్టికి తీసుకు వెళ్లాలని అన్నారు. పనులు కొనసాగనివ్వాలని కోరారు. డిమాండ్లపై స్పష్టత వచ్చే వరకు పనులు చేపట్టవద్దని నిర్వాసితులు పట్టుబట్టారు. దీంతో తహశీల్దార్, సిఐ ఉన్నతాధికారులతో ఫోన్‌లో చర్చించి నిర్వాసితుల డిమాండ్ మేరకు పనులు నిలుపుదల చేశారు. కార్యక్రమంలో నిర్వాసితులు గెడ్డమూరి గోవింద్, తళ్ళ వెంకట రమణమూర్తి, సూరకాసుల గోవింద్, పెదపూడి సువర్ణ రాజు, వాసుపల్లి రాజు, బంగారి, వెన్నేటి రమణ, మడుగుల తాతాజీ, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### సాయిరాం పార్లర్ సత్యనారాయణ కన్నుమూత

సత్యనారాయణకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. సత్యనారాయణ తన వ్యాపారం తాను చేసుకుంటూనే ఎంతో మందికి ఆర్థికంగా బాసటగా నిలిచారు. సాయానికి ముందుండే ఆయన తన సొంతూరు యలమంచిలిలోనూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మృతదేహాన్ని సీతమ్మధారలోని ఎన్‌ఆర్‌ఐ హాస్పిటల్ సమీపంలోగల స్వగృహంలో ఉంచారు. దక్షిణ నియోజకవర్గం డైమండ్ పార్క్ జంక్షన్‌లో కొన్ని దశాబ్దాల క్రితం ఆయన ప్రారంభించిన సాయిరాం పార్లర్ గురించి తెలియని వారు ఉండరు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి ప్రత్యేకంగా అల్పాహారం కోసం భోజన ప్రియులు సాయిరాం పార్లర్‌కు తప్పనిసరిగా వస్తుంటారు. అలాగే చుట్టుపక్కల ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన వారు కూడా ప్రత్యేకంగా సాయిరాం పార్లర్ టిఫిన్ కోసం ఎదురుచూస్తారు. అంతగా సాయిరాం పార్లర్ పాపులర్ అయింది. దాని యజమాని సత్యనారాయణ మృతి పట్ల హోటల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ.రెహమాన్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం తెలిపారు. అలాగే, హెరీటల్ రంగ యజమానులు, రాజకీయ నేతలు, విశాఖ పుర ప్రముఖులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

**సీతమ్మధార :** తాళ్లూరి సత్యనారాయణ ఆకస్మిక మృతి పట్ల ఎపి హోటల్స్ అసోసియేషన్ (ఎపిహెచ్ఎ) ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించింది.

ఎపిహెచ్ఎ పూర్వ అధ్యక్షులుగా సత్యనారాయణ అందించిన సేవలను గుర్తు చేసుకుంది. ఖాతా దారులను ఆకట్టు కోవడంలోనే కాకుండా సత్యనారాయణ ఎంతోమందికి ఉపాధి కల్పించారని ఎపిహెచ్ఎ అధ్యక్షులు వసంత కృష్ణ, కార్యదర్శి కె.సాంబశివరావు, కోశాధికారి సంజీవ్ రెడ్డి కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.


**మహారాజశ్రీ 6వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం**

**E.P.No.33 / 2024 in**
**E.P.No.53 / 2023in**
**O.S.No. 602 / 2021**

Between:
పి.వెంకటలక్ష్మిప్రసన్నకుమారి ...పిటీషనర్ /డిహెచ్ఆర్
మరియు
నామల లక్ష్మణరావు S/o (లేటు) సత్యం C/o నామల కుమారి, హిందువు, వయస్సు 57, రిటైర్డ్ రైల్వే ఎంప్లయి, R/o. H.No. 57-27-188, సిద్ధార్ధ నగర్, కంచర్ల పాలెం, పాత ఐ.టి.జంక్షన్, విశాఖపట్నం.
...రెస్పాండెంటు / జెడిఆర్

పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ లో రెస్పాండెంటు / జెడిఆర్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పిమేయుచున్నారు. కావున ది. **30-09-2024** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**G.V.R.మూర్తి**
రాజమండ్రి — అడ్వకేటు
10-09-2024 — రాజమండ్రి


# అభయ దోషులను కఠినంగా శిక్షించాలి

**విశాఖ కలెక్టరేట్ :** కొల్‌కతాలో మహిళా వైద్యురాలిపై హత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఒజిఎస్‌వి అధ్యక్షులు వైఎల్.నరసింగరావు, కార్యదర్శి డాక్టర్ కిరణ్మయి డిమాండ్ చేశారు. అత్యాచార ఘటనను ఖండిస్తూ కెజిహెచ్ గైనిక్ వార్డు వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ అభయ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. ఇటువంటి అకృత్యాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ ఒబిజి విభాగాధిపతి డాక్టర్ సంధ్యాదేవి, ప్రొఫెసర్ డాక్టర్ సౌమిని, మెడికల్ ప్రొఫెసర్లు, గైనిక్ పిజి వైద్య విద్యార్థులు, ఒజిఎస్‌వి సభ్యులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వైద్యులు, మెడికల్ ప్రొఫెసర్లు, విద్యార్థులు

# రంగసాయి కళాపీఠం ప్రారంభం

కళాపీఠం ప్రారంభ కార్యక్రమంలో రమణమూర్తి తదితరులు

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** నాటక అభిమానిగా, నాటకమే శ్వాసగా, ధ్యాసగా అనునిత్యం కళారంగం కోసం పరితపిస్తున్న నగరానికి చెందిన బాదంగీర్ సాయి మరో నూతన ఆలోచనకు అంకురార్పణ చేశారు. ప్రజల వద్దకేనాటకం, ప్రజల వద్దకే వివిధ కళారూపాలను తీసుకువెళ్లటమే లక్ష్యంగా రంగసాయి కళాపీఠం (సకల కళా సమాహారం)ను ఏర్పాటు చేశారు. బుధవారం ప్రముఖ వైద్యులు, కళాభిమాని, కళా ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ పివి.రమణమూర్తి ఈ పీఠాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రంగస్థల, సినీ నటి శివజ్యోతి, రంగసాయి టీమ్ సభ్యులు ఆదినారాయణ, వియ్యపు రామకృష్ణ, జమ్మా చినబాబు పాల్గొన్నారు. డాక్టర్ రమణమూర్తి మాట్లాడుతూ ఇప్పటికే బాదంగీర్ సాయి 36 సంవత్సరాలుగా నిరంతరం తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా తొలి నాటక గ్రంథాలయాన్ని ప్రారంభించారని, అందరి అభిమానాన్ని పొందారని తెలిపారు.

ఆయన ఇంకా వినూత్న రీతిలో కార్యక్రమాలు రూపొందించి, కళా రంగాన్ని ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. కళాపీఠం వ్యవస్థాపకులు బాదంగీర్ సాయి మాట్లాడుతూ ప్రజల కోసం-ప్రజల వద్దకే కళలు ప్రాతిపదికన ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.

### శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** పాత నగరంలోని బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఆగస్టు 3 నుంచి సెప్టెంబర్ 11 వరకు 40 రోజులకుగాను ఈ హుండీ లెక్కింపు జరిగింది. నగదు రూ.25 లక్షలా 37 వేలా 268 వచ్చింది. బంగారం 115 మిల్లీ గ్రాములు, వెండి 742 మిల్లీ గ్రాములుతో పాటు ఫారెన్ కరెన్సీ కూడా వచ్చింది. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి పి.శ్రీనివాసులు రెడ్డి, గ్రేడ్ వన్ కార్య నిర్వహణ అధికారి కె.నీలిమ, సూపర్‌వైజింగ్ ఆఫీసర్, ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారులు వి.రాంబాబు, కె.తిరుమల్లేశ్వరరావు, ఎస్వా వరప్రసాద్, యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ జి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM**
**E.P. 141/2021 in O.S.2095/2014**

Between:
**Akoju Srinivasu** ...D.Hr/Plaintiff
And
**Gutthi Krishna Murthy**..J.Dr/Defendant

**SALE NOTICE**

It is to inform the general public that the below mentioned E.P. Schedule Property is kept for sale in the public auction as per the orders of the Hon'ble Court i.e. to be conducted on **30-09-2024** at **10:30 A.M. to 5:00 P.M.** before the above stated Hon'ble Court. The public who are interested to participate in the public auction are directed to appear before the Hon'ble Court on that day in order to participate in the auction.

**E.P. SCHEDULE OF PROPERTY**

A 340 Sft House bearing D.No. 22-104-5, an undivided extent of 12.63 Sq. yds in 36 Sq. yds in ground floor situated in Thummalapalli Vari Veedhi, Seetharamaswamy Temple area, Chengalraopeta Ward, Visakhapatnam,GVMC limits within the following boundaries: **East:** Joint property, **South:** Municipal C.C. Road, **West:** House bearing D.No.22-104-4, **North:** Share property of Gutti Bala Subramanyam.

**DHR Value: Rs. 7,00,000/-**
**Amin Value Rs. 8,01,500/-**
JDR Value: Not known

**CH. BHASKARA RAO**, Advocate
Visakhapatnam **Cell: 9246622527**



**IN THE HON'BLE COURT OF THE IV ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM**
**M.O.P.87/2023**

**Between:**
Avugaddi Sirisha @ Satya Sirisha & 2 others ...Petitioners
**And:**
Raidu Surya Prakasarao & another ...Respondents

**NOTICE**

To,
**Respondent No.1:**
**Raidu Surya Prakasarao,**
S/o. Late Chandhararao
Hindu,aged 53 years,
R/at. Bapuji Nagar,
104 Area, Marripalem,
Visakhapatnam City

Please take notice that the above named petitioners herein has filed the above M.O.P. against you and another respondent for claiming compensation and the matter stands posted to **27-09-2024** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-09-2024** at **10:30 A.M**. in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
**B. RAMA GOPALA RAJU,**
**CH. GEETHA,**
Advocates
Narsipatnam,
Visakhapatnam Dist



**IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE cum M.A.C.T. AT: VISAKHAPATNAM**
**M.O.P. 436/2023**

**Between:**
Oduru Kasi ...Petitioner
**And:**
Buddala Sai Ram & 2 others ...Respondents

**NOTICE**

To,
**R-2: G.V. Vishnu Chandan,**
S/o. GVR Mohana Acharyulu,
Age 25 years, R/at D.No.6-39,
Santoshimatha Nagar,
Gopalapatnam,
Visakhapatnam-530027.
(As per policy copy owner of vehicle No. AP 31 EV 3353)

Please take notice that the above MOP, which was filed by the petitioner claiming compensation for sustained injuries in motor accident occurred on 18-02-2023 at about 01:30 hrs on NH -16 Road, Near Cannosa School, Payakaraopeta, Anakapalli District and the matter stands posted to **09-10-2024** for your appearance. If you have any objection you may attend personally or through an Advocate on **09-10-2024** at **10:30 A.M.,** before the above Court,failing which the matter will be decided exparte in your absence.

(As per Court Orders)
**V.V. BHASKAR KUMAR,**
Advocate
Visakhapatnam.
Cell: 8309500106.



**IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT NARSIPATNAM**
**I.A.No. /2024 IN A.S 52/2019**

**Between:**
Kedarisetti Krishnaveni W/o. Eswar rao, Age-53, Hindu, House wife, R/o Kothakota village, Ravikamatam mandal, Anakapalli dist. . . . Petitioner/Appellant.
**And:**
1. Mahisarla Jagadeeswara Rao S/o Venkata Guru murthy, Age- 48,Hindu, R/o Mosuru village, Pachipenta, Vizianagaram Dist.
2. Yerramsetti Venkata Ramanamma W/o Late Narayana rao,Age- 56,Hindu, R/o Dr.no-1-6-20/3,1st floor, Opp: saibaba temple, Market street, Ramnagar, Visakhapatnam town and Dist.
3. Yerramsetti Venkata satya manjula D/o Late Narayana rao,Age- 35,Hindu R/o Dr.no-1-6-20/3,1st floor, Opp: saibaba temple Market street, Ramnagar, Visakhapatnam town and Dist.
4. Yerramsetti Karthik S/o Late Narayana rao,Age-30, Hindu, R/o Dr.no-1-6-20/3,1st floor,Opp: saibaba temple,Market street ,Ramnagar, Visakhapatnam town and Dist.

. . . Respondent/Defendants

**NOTICE**

To
1. Yerramsetti Venkata Ramanamma W/o Late Narayana rao Age- 56, Hindu, R/o Dr.no-1-6-20/3,1st floor, Opp: saibaba temple, Market street, Ramnagar, Visakhapatnam town and Dist. (R.2)
2. Yerramsetti Venkata satya manjula D/o Late Narayana rao Age- 35,Hindu, R/o Dr.no-1-6-20/3,1st floor, Opp: saibaba temple Market street, Ramnagar, Visakhapatnam town and Dist. (R.3)
3. Yerramsetti Karthik S/o Late Narayana rao, Age-30, Hindu, R/o Dr.no-1-6-20/3, 1st floor Opp: saibaba temple,Market street ,Ramnagar, Visakhapatnam town and Dist.(R4)

"Please take notice that the above named Appellant has instituted the above Appeal against you and the same stands posted to **17-09- 2024 at 10:30AM** for your appearance on that day, You are personally or through advocate attend before the Hon'ble court on **17-09-2024 at 10:30 AM**. Failing which the matter will be heard and determined in your absence exparte as per law".

**SRI C.G.PRASAD**
ADVOCATE, E.NO-833/1988
NEAR TURAKA BADI STREET,
NARSIPATNAM
CELL: 8341617606 9885962725



**IN THE HONOURABLE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE, GAJUWAKA AT VISAKHAPATNAM**
**E.P.No. 61/2023 in O.S.No 31/2016**

**Between:**
Smt. Kudithipudi Naga Vasantha Kumari . . . . Plaintiff / D.Hr
**And:**
M/s SLG Builders, represented by its Mg Partner Sri. A. Srinivasa Rao & others. . . . Defendants/J.Drs

**NOTICE FOR APPEARANCE OF THE JUDGMENT DEBTORS 3 TO 5 BY WAY OF PUBLICATION**

To
**JD-3:** Sri. Suryadevara Sreermachandra Murthy, S/o Suryadevara Narayana Murthy Hindu, aged 36 years, Partner, Sri Lakshmi Ganesh Builders, D.No.31-56- 16, Simon Nagar, Duvvada Station Road, Kurmannapalem, Visakhapatnam
**JD-4:** Sri.Chigurupati Srinivasa Rao S/o Sri. Ch. SivaKesavulu, Hindu, aged 42 years Partner, Sri Lakshmi Ganesh Builders, D.No.31-56-16, Simon Nagar, Duvvada Station Road, Kurmanna palem, Visakhapatnam
**JD-5:** Sri. Kommareddi Raghuram, S/o Sri. K. Rama Krishna, Hindu, aged 38 years Partner, Sri Lakshmi Ganesh Builders, D.No.31-56-16, Simon Nagar, Duvvada Station Road, Kurmannapalem, Visakhapatnam

The Decree Holder in the above numbered E.P. filed for execution of the Decree passed by the honourable court and that the honourable court was pleased to order notices to you but you are avoiding the receipt of the notices in the captioned E.P. Therefore on the application made by the Decree holder the honourable Court Ordered publication of the notice in the News papers.

Therefore by this Publication you are hereby informed that the E.P. stands posted to **14-10-2024 at 10.30 A.M.** either in person or through an Advocate failing which the matter would be decided in your absence.

By Order of the Honourable Court.
**S.NARYANA**
**D.V.RAMA RAO**
**N.U.MADHURI**
Advocate for the Decree Holder
# 13/1, MIG, Vuda Flats
Pithapuram Colony,
Visakhapatnam-530 003
Cell : 98480 79684
Gajuwaka,
Dt:10-09-2024

# నిండు కుండలా 'ముడసర్లోవ'

**ప్రజాశక్తి - ఆరిలోవ** : గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాలకు ముడసర్లోవ రిజర్వాయర్ నీటి మట్టం ఒక్కసారిగా పెరిగింది. ఇటు సింహాచలం, అటువైపు కంబాల కొండ రిజర్వు ఫారెస్ట్ నుంచి వచ్చిన వర్షపు నీరు చేరడంతో ముడసర్లోవ రిజర్వాయర్‌కు జల కళ సంతరించుకుంది. ముడసర్లోవ రిజర్వాయర్ అత్యధిక నీటి మట్టం 169 అడుగులు కాగా ప్రస్తుతం 162.5 అడుగులకు చేరుకుంది. దీంతో రిజర్వాయర్ నిండుకుండలా దర్శనమిస్తోంది. రిజర్వాయర్ చుట్టూ గోడ కట్టడంతో దీనిని చూసేందుకు అవకాశం లేకుండా పోయిందని స్థానికులు, అటుగా ప్రయాణించే ప్రయాణికులు నిరాశ పడుతున్నారు.

**మురుగు నీరు కలవడంతో ఆందోళన..**

రిజర్వాయర్‌కు జల కళ రావడంతో వచ్చే వేసవిలో తాగు నీటికి ఇబ్బందులు ఉండక పోవచ్చని, రిజర్వాయర్‌లో నీరు ఉంటే ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు మెరుగ్గా ఉంటాయని ఒక వైపు సంతోషం వ్యక్తం చేస్తున్నా.. మరో వైపు రిజర్వాయర్ ఎగువ భాగాన ఉన్న నివాసాలు, జైలు పరిసర ప్రాంతాల నుంచి, రిజర్వాయర్‌కు ఆనుకొని ఉన్న జివిఎంసి డంపింగ్ యార్డు నుంచి మురుగు నీరు రిజర్వాయర్‌లోకి కలిసే ప్రమాదముందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా డంపింగ్ యార్డు అతి సమీపంలో ఉండడంతో భూగర్భ జలాలు రిజర్వాయర్‌లో కలవడంతో ప్రమాదం పొంచి ఉందని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీలైనంత త్వరగా ఇక్కడ నుంచి డంపింగ్ యార్డును తరలించాలని స్థానికులు కోరుతున్నారు. దీనిని దృష్టి ఉంచుకొని జివిఎంసి నీటిసరఫరా విభాగం రిజర్వాయర్‌లో ఉన్న నీటిని ఆధునిక పద్ధతిలో శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జల కళతో ఉన్న ముడసర్లోవ రిజర్వాయర్

## నేరాలు ఘోరాలు

### గణపతి మండపాల్లో వరుస దొంగతనాలు

**ప్రజాశక్తి - ఆరిలోవ** : వినాయక చవితిని పురస్కరించుకొని ప్రతి వీధిలో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. సందట్లోసడేమియా అనే విధంగా చెడు అలవాట్లుకు బానిసలైన కొంత మంది యువకులు రాత్రిపూట గణపతి మండపాలపై పడి దొరికిన కాడికి దోచుకుంటూ ఆ పూటకు ఎంజాయ్ చేస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత కొంత మంది గంజాయి బ్యాచ్ ఆరిలోవ టిఐసి పాయింట్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు గల పలు వీధుల్లో వరుసగా ఐదు మండపాల్లో ఉన్న దేవుని హుండీలు, అక్కడ నిద్రిస్తున్న యువకుల జేబుల్లో నుంచి సెల్‌ఫోన్లు ఎత్తుకు పోయారు. విశాలాక్షినగర్ రామాలయం వీధిలో మండపం వద్ద సౌండ్ బాక్స్‌ను ఎత్తుకు పోయారు. దీనిపై నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరిలోవ క్రైం విభాగం పోలీసులు బుధవారం సిసి కెమెరాల ఆధారంగా పరిశీలించారు. అనుమానితులైన కొంత మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు.

### గిడిజాల జగనన్న లే-అవుట్‌లో ట్రాన్స్‌ఫార్మర్, ఇసుక చోరీ

**ప్రజాశక్తి -ఆనందపురం** : ఆనందపురం మండలం గిడిజాల జగనన్న లే-అవుట్-2లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, ఇసుక చోరీకి గురైనట్లు అధికారులు గుర్తించారు. లే-అవుట్‌లో ఉన్న రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి అందులో ఉన్న కాపర్ వైర్లను తస్కరించుకుపోయినట్లు గుర్తించారు. సుమారు 100 టన్నులు ఇసుక కూడా మాయమైనట్లు కాంట్రాక్టర్ తెలిపారు. 30 లారీలకు పైగా ఇసుకను అక్రమంగా తరలించినట్లు గుర్తించారు. నైట్ వాచ్‌మ్యాన్‌ను కాంట్రాక్టర్ సంప్రదించగా ఊరులో గొడవలు అయితే అర్ధరాత్రి వేళ వెళ్లాల్సి వచ్చిందని, ఆ సమయంలో తీసుకుపోయి ఉంటారని తెలిపారు. బుధవారం విద్యుత్ అధికారులు, కాంట్రాక్టర్లు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. విద్యుత్ శాఖ ఎఇ సురేష్‌కుమార్ సిబ్బందితో లే-అవుట్‌కు చేరుకొని చోరీకి గురైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించారు.

### వ్యాన్ ఢీకొని చిన్నారి దుర్మరణం

**ప్రజాశక్తి- వడ్డాది** : వ్యాన్ ఢీకొని చిన్నారి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలివి. బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి గ్రామంలో నివాసముంటున్న మహాలక్ష్మినాయుడు వత్తి రీత్యా తాపీ మేస్త్రి. ఆయనకు గొన్న షర్మిల అనే ఆరేళ్ల పాప వుంది. బుధవారం స్కూల్ నుండి ఇంటికి వచ్చి తన తండ్రితో ఆడుకున్న షర్మిల, అనంతరం ట్యూషన్‌కు వెళ్లేందుకు ఇంటి నుంచి బయలు దేరగా, రోడ్డుపై వ్యాన్ ఢీకొట్టడంలో అక్కడికక్కడే మృత్యువాత పడింది. వ్యాన్ డ్రైవర్ పరారయ్యాడు. పాప దుర్మరణంతో ఆమె తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. దీనిపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు

### నదిలో మహిళ గల్లంతు

**ప్రజాశక్తి -వడ్డాది** :బహిర్భూమికి వెళ్లిపెద్దేరు నదిలో కాలుజారి గల్లంతైన సంఘటన బుచ్చయ్య పేట మండలం వడ్డాదిలో చోటుచేసుకుంది స్థానిక ఎస్ఐ డి ఈశ్వరరావు ఇచ్చిన సమాచారం మేరకు.కొప్పాక గ్రామానికి చెందిన జనపరెడ్డి సుబ్బలక్ష్మి, తన అక్క బద్ది విజయలక్ష్మి ఇరువురు వడ్డాది బ్రిడ్జి దగ్గర ఉన్న పెద్దేరు నది గట్టుకు మంగళవారం రాత్రి బహిర్భూమికి వెళ్లింది. బహిర్భూమి ముగించుకొని తిరిగి ఇద్దరు వస్తుండగా వారిద్దరిలో జనపరెడ్డి సుబ్బలక్ష్మి గట్టుమీద నుండి కాలుజారి నదిలో పడిపోయిందని బద్ది విజయలక్ష్మి తెలియపరచగా, దీనిపై బుచ్చయ్యపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

### 2 కేజీల లిక్విడ్ గంజాయి స్వాధీనం

**ప్రజాశక్తి-గొలుగొండ:**2 కేజీల లిక్విడ్ గంజాయితో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు కృష్ణదేవిపేట ఎస్సై ఎం.ఉపేంద్ర తెలిపారు. బుధవారం అల్లూరి పార్కు వద్ద వాహన తనిఖీల్లో భాగంగా ఏటిగైరంపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి గోవింద వద్ద ఈ గంజాయిని గుర్తించామన్నారు. ఈ లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకొని గోవింద్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించాలి

**ప్రజాశక్తి -తగరపువలస** : జివిఎంసి 1వ వార్డు సర్వీస్ రోడ్డుకు అనుకుని బంగ్లా మెట్ట హాస్టల్ పక్కన, 2వ వార్డు సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడలు నిర్మించాలని సిపిఎం భీమిలి జోన్ కమిటీ నాయకులు రవ్వ నరసింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించి అక్కడి ప్రజలను కలిసి సమస్యలనడిగి తెలుసుకున్నారు.

## పారిశుధ్య కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి- ఆనందపురం** : ఆనందపురం మండలం సిర్లపాలెం పంచాయతీ పారిశుధ్య కార్మికునిగా పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రెల్లి అప్పారావు కుటుంబానికి బుధవారం గ్రామస్తులు రూ.70వేలు ఆర్థిక సాయం అందజేశారు. తర్లువాడ ఎస్సీ కాలనీకి చెందిన అప్పారావు పారిశుధ్య కార్మికునిగా పని చేశాడు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సర్పంచ్ సిర్ల అప్పలనాయుడు, సెక్రటరీ మంగపతి, గ్రామస్తులు సిర్ల రామునాయుడు, బూర్లె రమణ, కోరాడ గౌరీ, గుసిడి అప్పలరాజు, సిర్ల అప్పలనరిసి, బుర్లు పైడినాయుడు, చందక లక్ష్మణ్, సిర్ల అప్పలస్వామి విఆర్‌పి శ్రీను తదితరులు సుమారు రూ.70 వేలు ఆర్థిక సాయం అందజేశారు. తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు, మాజీ సర్పంచ్ మజ్జి వెంకట్రావు, తట్రాజు అప్పారావు తదితరులు ఆ కుటుంబానికి బియ్యం అందజేశారు.

## సమస్యలపై ఎంపిడిఒకు వినతి

**ప్రజాశక్తి -పద్మనాభం** : సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు బుధవారం సమస్యలపై పద్మనాభం ఎంపిడిఒ ఎం.విజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల బాత్రూంలో ఫొటోలు వారంలో రెండు రోజులు క్యాప్చర్ చేయాలనే ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రతిరోజూ ఆ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు సాయంత్రం వేళలో స్కూల్ మరుగుదొడ్లు తనిఖీ చేసి సర్వే ఫారం పూర్తి చేయాలని, బాత్రూం ఫొటోలు మాత్రం వారంలో రెండు రోజులు సచివాలయాల సంక్షేమ, విద్యా సహాయకులు వచ్చి అప్‌లోడ్ చేయాలని ఆదేశించడం తగదన్నారు. ఉపాధ్యాయులు నామోషీగా భావించిన పనిని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అప్పగించడం సచివాలయ ఉద్యోగులు కించపరిచే విధంగా ఉందని పేర్కొన్నారు.

## ముత్తంశెట్టికి పోతిన ధన్యవాదాలు

**ప్రజాశక్తి-మధురవాడ** : వైసిపి రాష్ట్ర నగరాల విభాగం అధ్యక్షులుగా నియమితులైన పోతిన శ్రీను బుధవారం మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తనపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీను చెప్పారు.

# వరద బాధితులకు ఆర్థిక సాయం

**ప్రజాశక్తి -యంత్రాంగం**

**మధురవాడ:** జివిఎంసి 6వ వార్డు పరిధి స్వయం సహాయక సంఘాలు సభ్యులు విజయవాడ వరద బాధితుల సహాయ నిమిత్తం రూ.45 వేలు ఆర్‌పిల సమక్షంలో వార్డు టిడిపి అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, వార్డు జనసేన అధ్యక్షుడు సంతోష్ నాయుడు, టిడిపి ఆరో వార్డు బిసి సెల్ అధ్యక్షుడు రెడ్డి సత్యనారాయణ చేతుల మీదుగా బుధవారం జోన్-2 యుసిడి విభాగం ఆరో వార్డు సిఒ పాపారావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ -2 సిఒ, వార్డు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**సీతమ్మధార** : విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జోన్-3, 5 ఆర్‌పిలు, స్వచ్ఛంద సంస్థలు విరాళాలు ఇవ్వడం చాలా సంతోషకరమని ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు అన్నారు. వరద బాధితులు సహాయం నిమిత్తం పలువురు చెక్కులను సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు బుధవారం సీతమ్మధారలోని కార్యాలయంలో అందజేశారు. జోన్- 5 నుంచి రూ.4 లక్షలకుపైగా, జోన్-3 నుంచి రూ.75 వేలకుపైగా సహాయం అందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల, దీపిక, జోనల్ కమిషనర్ జివి.కృష్ణ, ఆర్‌పిలు, డ్వాక్రా సంఘం మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఒక నెల జీతాన్ని, ఆయన సతీమణి సీతా సుజాత రూ.లక్ష, విష్ణు కుమార్ రాజు తల్లి వెంకటనరసు రూ.50 వేలు, విష్ణుకుమార్ రాజు కుటుంబ సభ్యులు రూ.80 వేలు ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు.

**అనకాపల్లి** : విజయవాడ వరద బాధిత కుటుంబాలకు తమ వంతు సాయంగా ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామ జ్యోతి యువత, ఎలమంచిలి గురజాడ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూ.73,270 నగదును బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు.

అనకాపల్లి కలెక్టర్‌కు వరద సహాయం అందిస్తున్న విద్యార్థులు

# 19 నుంచి గీతం న్యాయ కళాశాల మూట్‌కోర్టు పోటీలు

**ప్రజాశక్తి-మధురవాడ** : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యాన ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు వర్చువల్‌గా నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు తెలిపారు. గీతం మూట్, అడ్వకసీ కమిటీ ఆధ్వర్యాన గీతం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్. మూర్తి పేరుతో నాలుగేళ్లుగా క్రమం తప్పకుండా ఈ పోటీలను ప్రముఖ న్యాయ నిపుణల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామన్నారు. న్యాయ వృత్తిలో పాటించాల్సిన మెళకువలపై విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు, న్యాయస్థానంలో వాదోపవాదాలపై వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఈ మూట్ కోర్టు పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్‌ఎల్‌బి, ఎల్‌ఎల్‌ఎమ్ కోర్సులు అభ్యసించే విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని చెప్పారు. ప్రతి న్యాయ కళాశాల నుంచి ముగ్గురు ఒక జట్టుగా మాత్రమే అనుమతిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది మూట్ కోర్టులో క్రిమినల్ లా పై న్యాయ విద్యార్థులకు పోటీ నిర్వహిస్తామన్నారు. దీనికి సంబంధించి చర్చించాల్సిన అంశంపై గీతం మూట్ కోర్టు పోటీల వెబ్ సైట్ mcc.schooloflaw@gitam.eduను సందర్శించాలని సూచించారు. పోటీలో విజేతలకు నగదు బహుమతి, ప్రశంశా పత్రం అందజేస్తామని తెలిపారు.

# పిఎం.పాలెం ట్రాఫిక్ ఎస్ఐగా ప్రసాద్

**ప్రజాశక్తి -మధురవాడ** : పోతిన మల్లయ్యపాలెం ట్రాఫిక్ ఎస్ఐగా జి.ప్రసాద్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కారుషెడ్, మధురవాడ ఎత్తు వంతెన, కొమ్మాది కూడలి, స్టేడియం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## వర్గీకరణను వ్యతిరేకిస్తూ ప్రతిఘటన ర్యాలీ

**ప్రజాశక్తి-ఉక్కునగరం :** ఎస్సి వర్గీకరణపై ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి, ఫూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన ప్రతిఘటన ర్యాలీ నిర్వహించారు. కూర్మన్నపాలెం అంబేద్కర్ కూడలి నుంచి సుమారు 200 మంది బైకులతో ర్యాలీ చేశారు. ఈ ర్యాలీ గాజువాక వరకు సాగింది. గాజువాకలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. గాజువాక తహశీల్దార్ స్పందిస్తూ ఈ వినతిని జిల్లా కలెక్టర్‌కు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అంబేద్కర్, మాటూరి శ్రీనివాసరావు, పాల్తేటి పెంటారావు, బూలా జాగ్జీవన్ రామ్, గాలి ఆనంద్, డాక్టర్ ప్రకాశరత్నం, బి.ఎ.స్వామి, బలిరెడ్డి నాగేశ్వరరావు, ఎన్‌వి.రమణ, ఆర్.కోటేశ్వరావు, అంబటి సర్వేశ్వరరావు, మచ్చ శ్రీను, శ్యామ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గాప్రసాద్‌కు భారత సేవారత్న

**ప్రజాశక్తి-సీతమ్మధార:** విక్టరీ మీడియా సంస్థలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టు దుర్గా ప్రసాద్‌కు బెంగళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేషన్ భారత సేవా రత్న అవార్డు ప్రకటించింది. ఈ నెల 14న బెంగళూరులో జరగనున్న ఆ సంస్థ 12వ వార్షికోత్సవానికి హాజరు కావాలంటూ దుర్గా ప్రసాద్‌కు ఆహ్వానం అందింది. ఈ అవార్డుకు దుర్గాప్రసాద్ ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

ఆక్రమణలను తొలగిస్తున్న జివిఎంసి టౌన్‌ప్లానింగ్ సిబ్బంది

## ఫుట్‌పాత్ ఆక్రమణ తొలగింపు

**ప్రజాశక్తి-సీతమ్మధార :** జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఫుట్‌పాత్‌పై ఉన్న తోపుడుబండ్లను తొలగిస్తున్నట్లు జోన్- 3 టిపిఒ ప్రమీల తెలిపారు. అక్కయ్యపాలెం ప్రాంతంలో ఫుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటుచేసిన తోపుడుబండ్లను, బడ్డీలను బుధవారం తొలగించినట్లు తెలిపారు. పాదచారులు నడవటానికి వీలులేకుండా పూర్తిగా ఆక్రమించడంతో తొలగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ, ప్లానింగ్ సెక్రటరీలు శ్రీను, ప్రశాంతి, జివిఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న టిడిపి మండల అధ్యక్షులు రమణ తదితరులు

## పెద్ద చెరువు గట్టుపై కొబ్బరి మొక్కలు

**ప్రజాశక్తి -పద్మనాభం :** మండలంలోని బిఆర్.తాళ్లవలస గ్రామపంచాయతీ పరిధిలో కిలోమీటర్ పొడవున ఉన్న పెద్ద చెరువు గట్టుపై 220 కొబ్బరి మొక్కలను బుధవారం నాటారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోరాడ రమణ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం కింద కొబ్బరి మొక్కలు నాటినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో కూడా వాహనాలు పెరగడంతో కాలుష్యం పెరిగిపోతుందని, అందువల్ల మొక్కలు నాటడం అవసరమనానరు. కార్యక్రమంలో సర్పంచ్ చందక శ్రీను, విఆర్‌పి రమణ, అప్పలనాయుడు, రమణ, శ్రీను పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే అభివృద్ధి

**ప్రజాశక్తి -తగరపువలస :** అందరి సహకారంతోనే హైస్కూల్ అభివృద్ధి సాధ్యమని చిట్టివలస జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం పొట్నూరు మురళీమోహన్‌రావు అన్నారు. పాఠశాలలో ఎస్ఎంసి చైర్‌పర్సన్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షతన బుధ వారం కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించి హెచ్ఎం పలు సూచనలు చేశారు. అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు ప్రత్యేక నిధులు రూ.లక్ష రూపాయలు మంజూరు చేయాలని కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రహరీ నిర్మాణం అత్యవసరమని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ పి.చిట్టిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పలు అంశాలపై కమిటీ తీర్మానం చేసింది.

### తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ రోడ్డులో...

# ఇష్టానుసారంగా లారీల పార్కింగ్

### పట్టించుకోని ఐలా అధికారులు

రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాలు

**ప్రజాశక్తి -గాజువాక :** తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్‌కు ఆనుకుని గ్రీన్ లైఫ్‌తో పాటు, మరో రెండు అపార్ట్‌మెంట్లు ఉన్నాయి. ప్రతిరోజూ వందలాదిమంది ప్రజలు ఈ అపార్ట్‌మెంట్ల రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. ఇదంతా రెసిడెన్షియల్ జోన్. దీనికి ఎదురుగా ఉన్న ఎంఆర్ఎఫ్ టైర్ల కంపెనీ ఉంది. ఆ యాజమాన్యం బరితెగించి ఇష్టానుసారంగా అపార్ట్‌మెంట్ వాసులు నడుస్తున్న రోడ్లపై లారీలను పార్కింగ్ చేస్తున్నారు. ఇంతటితో ఆగకుండా రెండు రోజులుగా ఈ కంపెనీకి సంబంధించిన పెద్ద క్రేన్లు, పైపులు తెచ్చి రోడ్లుపైన ఇష్టానుసారంగా పడేశారు. రోడ్డుకిరువైపులా ఆక్రమించేసి వారి వాహనాలను, వస్తువులను పెట్టేస్తున్నారు. జివిఎంసి వేలాది రూపాయల పన్నులు చెల్లిస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు మాత్రం ఈ రోడ్డు మీదుగా ప్రయాణించడానికి అవకాశం లేకుండాచేస్తున్నారు. రోడ్డు పక్కన వరుసగా లారీలు, మరో పక్క క్రేన్లు పెట్టడం వల్ల బిక్కుబిక్కుమంటూ అపార్ట్‌మెంట్ వాసులు రోడ్డు మీద ప్రయాణం చేస్తున్నారు. పెద్దపెద్ద వాహనాలు అడ్డంగా ఉండటం వల్ల ద్విచక్ర వాహనంపై ఎదురుగా వస్తున్న వ్యక్తి కనిపించక స్వల్ప ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి సమయంలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. వీధి దీపాలు కూడా లేకపోవడంతో ఎలాంటి భారీ ప్రమాదం జరుగుతుందోనని అక్కడ నివసిస్తున్న స్టీల్‌ప్లాంట్, డాక్‌యార్డు ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. వాస్తవానికి ఈ లారీలన్నీ పార్కింగ్ యార్డులో ఉండడానికి అవకాశం ఉన్నప్పటికీ, యార్డుకు డబ్బులు చెల్లించాలనే ఉద్దేశంతో ఈ రోడ్డుపై పార్కింగ్ చేస్తున్నారు. పార్కింగ్ డబ్బులు మిగుల్చుకోవడానికి ఈ కంపెనీ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో అనేకసార్లు ఈ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందనలేదని స్థానికులు చెబుతున్నారు. స్థానిక ఐలా అధికారులకు, కంపెనీ ప్రతినిధులకు ఉన్న లోపాయికారి ఒప్పందం కారణంగా అధికారులు వీరి జోలికి పోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పార్కింగ్ లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు. దీనిపై స్థానిక ఐలా కమిషనర్ జయచంద్రను వివరణ కోరగా, పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రోడ్డు పక్కనే వేసిన పైపులు

# చాకలి ఐలమ్మకు కెవిపిఎస్ నివాళి

చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కెవిపిఎస్, సిఐటియు నాయకులు

**ప్రజాశక్తి-ఉక్కునగరం :** భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) పూర్వ ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణారావు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా కెవిపిఎస్ స్టీల్ డివిజన్ ఆధ్వర్యాన ఉక్కునగరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, కౌలుకు భూమిని తీసుకొని సాగుచేసుకుంటున్న సమయంలో ప్రక్క గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి వచ్చి 'చేస్తే చాకలి పని చేసుకోవాలి, లేదంటే మా పొలాలలో కూలి పనులకు రావాలి', అని పండించిన పంటలను నాశనం చేసిన తరుణంలో చాకలి ఐలమ్మ తిరగబడి భూస్వాములకు తరిమికొట్టారని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ చేసిన పోరాటం సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. ఆ విధంగా తెలంగాణలో 10లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని తెలిపారు. నేడు ఆధునిక బానిసత్వంలో కొనసాగుతున్నమని, ఈ విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.

కెవిపిఎస్ స్టీల్‌జోన్ గౌరవాధ్యక్షులు వైటి.దాస్ మాట్లాడుతూ, నేడు మనల్ని పరిపాలిస్తున్న పాలకులు నూటికి 90 శాతం ప్రజల హక్కులను హరిస్తూ దేశ సంపదను 10 శాతం మందికి కట్టబెడుతున్నారని, దీనిని అడ్డుకోవాలంటే ప్రజలను సమీకరించి చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ స్టీల్‌జోన్ ప్రధాన కార్యదర్శి ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ, నేడు అట్టడుగు ప్రజలకు సామాజిక న్యాయం కల్పిస్తున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణనుంచి రక్షించుకోవాలన్నారు. కెవిపిఎస్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చిరంజీవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కె.గంగాధర్, ఎస్.శ్రీనివాసబాబు, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షులు బి.అప్పారావు, గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో 13న జాబ్ మేళా

**ప్రజాశక్తి-పెందుర్తి :** స్థానిక ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో ఈ నెల 13న ఉదయం 9:30 గంటలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఇ ఫ్లోర, కళాశాల సెక్రటరీ టి.థియోఫిలాస్ తెలిపారు. ఎంఎస్ స్కేర్ టెక్నాలజీస్ కంపెనీలో బిజినెస్ గ్రోత్ ఎనలిస్ట్ ఉద్యోగాల ఎంపిక కోసం జాబ్ మేళా జరుగుతుందని వివరించారు. గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన పూర్తయిన, చివరి సంవత్సరం చదువుతున్న ఏ కళాశాల విద్యార్థులైన దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. టైం మేనేజ్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్, ర్రిటెన్ కమ్యూనికేషన్, వెర్బల్ కమ్యూనికేషన్, అనలటికల్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు ఉండాలని పేర్కొన్నారు. మూడు నెలల శిక్షణ ఉంటుందని, జీతం సంవత్సరానికి రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. విశాఖపట్నం ప్రాంతంలోనే ఉద్యోగం చేయాల్సి ఉంటుందని, ఈ అవకాశాన్ని ఆసక్తిగల నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని కోరారు. రెజ్యూమ్, ఫొటోతో ఈ నెల 13వ తేదీ ఉదయం 9:30 గంటలకు ఆదర్శ్ డిగ్రీ కాలేజీలో హాజరుకావాలని సూచించారు.

## జనసేన కార్యాలయంలో ప్రజా దర్బార్

**ప్రజాశక్తి-పెందుర్తి :** జివిఎంసి 97వ వార్డు జనసేన కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి సుమారు 400 మంది పలు సమస్యలపై ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబుకు వినతులు అందజేశారు. డ్రెయినేజీలు, రోడ్లు, పెన్షన్ సమస్యలు, వర్షానికి దెబ్బతిన్న ఇళ్ల గురించి వినతులు అందించారు. చిన్న చిన్న సమస్యలపై ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు.

# ఉద్యమంలా మొక్కలు నాటండి

### లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి

**ప్రజాశక్తి -గాజువాక :** ప్రతి ఒక్కరు ఉద్యమంలా తీసుకొని మొక్కలను నాటించే కార్యక్రమం చేపట్టాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఏక్ పేడ్ మాకి నాంపె కింద - పోషణ మాఘ్ 2024 సందర్భంగా ఆళ్ల లీలారాణి నేతృత్వంలో కూర్మన్నపాలెంలోని బ్రిందవన్ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మొక్కలను పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి విద్యార్థులచే పాఠశాల ఆవరణలో నాటించారు. ఈ సందర్భంగా ఆళ్ల లీలారాణి మాట్లాడుతూ, మొక్కలు పెంచడం భావితారాలకు మనం ఇచ్చే గొప్ప సంపదని, మొక్కలు అక్సిజన్ ను విడుదల చేస్తాయని తెలిపారు. అనేక రకాలైన చెట్లు, మొక్కల ద్వారా విలువైన ఔషధాలు తయారౌతున్నాయని తెలిపారు. కాలుష్యాన్ని నివారించాలంటే పర్యావరణాన్ని రక్షించుకోవడమే ఎకైక మార్గమని, ఇందు కోసం పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని లీలారాణి కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత రైతాంగాన్ని ఆదుకుంటాం

కొప్పాకలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి : భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తెలిపారు. బుధవారం అనకాపల్లి, కొప్పాక గ్రామాలలో నీటమునిగిన పంటపొలాలను పరిశీలించి, బాధిత రైతులతో మాట్లాడారు. రైతాంగానికి కావలసిన తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులకు జరిగిన నష్టానికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. తోటాడ రెగ్యులేటరీ, మూలపేట గ్రామాలలో ఆవఖండం పరిధిలో ఉన్న కాలువలను పరిశీలించి అధికారులతో చర్చలు జరిపారు.

## మెగా రక్తదాన శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న తనికెళ్ల భరణి, యార్లగడ్డ

ప్రజాశక్తి -కె.కోటపాడు: అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వచ్చేనెల 27న ఆదివారం కె.కోటపాడు మండలకేంద్రంలోని హైస్కూల్‌లో నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్లను సినీ ప్రముఖుడు తనికెళ్ళ భరణి, డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలతోపాటు , ఉత్తరాంధ్ర జిల్లాల్లో అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ చేపడుతున్న సేవలను ప్రశంసించారు.
ఈ సందర్భంగా యువత రక్తదానం చేసి, ప్రాణదాతలుగా నిలవాలని డాక్టర్ తనికెళ్ళ భరణి, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పిలుపునిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకటరావు, వైజాగ్ ఫిలిం సొసైటీ సెక్రటరీ నరవ ప్రకాశరావు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి ముంపు తొలగింపునకు చర్యలు

రామనగర్‌లో నీటి తరలింపునకు తవ్విన కాలువ

ప్రజాశక్తి - యలమంచిలి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామనగర్ నీట మునిగింది. నీరు పోయే దారిలేక ఇళ్ల మధ్య నీరు నిలిచిపోయింది. పది రోజులైనా ఇళ్ల నుంచిబయటపడే దారిలేక అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారు. పాములు, జెర్రులు ఇళ్ల లోకి ప్రవేశిస్తున్నాయని వాపోయారు. ఎట్టకేలకు స్థానిక జనసేన నాయకులు విషయాన్ని బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రభాకరరావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించారు. ఇంజనీరింగ్ సిబ్బంది ఎఇ సుబ్బారావుతో కలిసి చర్యలు చేపట్టారు. జెసిబిని రప్పించి నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేశారు. పైపులు ఏర్పాటు చేసి నీరు పోయే మార్గాన్ని కల్పించారు. రామనగర్ దిగువ ప్రాంతాల వారు అభ్యంతరాలు చెప్పినప్పటికీ వారికి నచ్చజెప్పి కాలువ తవ్వారు. రామనగర్ ముంపు ప్రాంత వాసులకు ఊరటనిచ్చారు. అంటు వ్యాధులు సోకకుండా బ్లీచింగ్ చల్లి, నూతుల్ని క్లోరినేషన్ చేశారు. కార్యక్రమంలో జనసేన స్థానిక నేత కొరారు శ్రీను మాస్టారు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎమ్మెల్యే విజయ్ కుమార్ పర్యటన

నాబ్ నిర్వాసితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ప్రజాశక్తి -రాంబిల్లి : మండలంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ బుధవారం పర్యటించారు. పెద కలవలాపల్లి రెండు కిలోమీటర్ల వరకు కాలినడకతో వెళ్లి, వై లోవ ప్రాంతంలో పర్యటించారు. ఫారెస్ట్ ల్యాండ్‌లో నాబ్ వారు నిర్మిస్తున్న ప్రహరీ సమస్యపై ఎమ్మెల్యే ఆయా ప్రాంతాలలో పర్యటించారు. గోడ నిర్మాణం వలన పొలాలకు వెళ్లేందుకు దారులు లేవన్నారు. గ్రామంలో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వై.లోవ గ్రామస్తులు గోడ, శ్మశాన వాటిక సమస్యను చెప్పగా, సానుకూలంగా స్పందించారు.
పెద్దకలవలపల్లి గ్రామంలో 325వ రోజుకు చేరిన నాబ్ బాధిత నిర్వాసితుల నిరసన శిబిరాన్ని సందర్శించి, బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమములో టిడిపి మండల అధ్యక్షులు దిన్ బాబు, యలమంచిలి మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దూలి రంగనాయకులు, జనసేన మండల అధ్యక్షులు బద్ది నూకన్న, కాలవలపల్లి సర్పంచి యలమంచిలి కనకరావు, మాజీ సర్పంచ్ కర్రి సింహ గిరి ప్రసాద్, మాజీ ఎంపీటీసీ రావి దేముళ్ళ, పెద్దయెత్తున కలవాలపల్లి నాబ్ బాధితులు పాల్గొన్నారు.

# వాలంటీరు వ్యవస్థను కొనసాగించాలి

జోనల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న వాలంటీర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి : గ్రామ, వార్డు వాలంటీర్లకు బకాయి పడ్డ మూడు నెలలు గౌరవ వేతనం తక్షణమే చెల్లించాలని, వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటరీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం జగదీష్, జిల్లా గౌరవ అధ్యక్షులు రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. బుధవారం జోనల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి, జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్ల్ గౌరవ వేతనం రూ.10వేలకు పెంచాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబును త్వరలో కలిసి, తమ డిమాండ్ల కోసం కోరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్ ,ప్రభాకర్, హసీనా,దివ్య, దేవి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ఆర్థిక సాయం

శ్రీనివాస్‌కు నివాళులు అర్పిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని సోమవారం గ్రామంలో చనిపోయిన భవన నిర్మాణ కార్మికుడు మండపాక శ్రీనివాసరావు కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) తరపున సంఘంలోని కార్మికులందరూ కలిసి రూ.పదివేల ఆర్థిక సహాయం బుధవారం అందించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు 2019లో గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును రద్దు చేయడతో కార్మికులకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందకుండా పోయిందన్నారు. దీంతో భవన నిర్మాణ కార్మికుడు మరణించిన లేదా ప్రమాదాలకు గురైనా వారి కుటుంబాలు ఆర్థికంగా రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన భవన నిర్మాణ కార్మికుడు మండపాక శ్రీనివాసరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారని, వారికి తమ వంతుసాయం అందజేశామన్నారు. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వమైనా కార్మిక సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీను వాసరావు, భవన నిర్మాణ కార్మికులు పి.మహేష్, కె. రాంబాబు, బి. నాగేశ్వరరావు, పి. అప్పారావు, టి .సూరిబాబు, ఎస్. నానాజీ, డి .శివ, పాల్గొన్నారు.

# చెరుకు రైతుల బకాయిలు చెల్లించాలి

**గోవాడ సుగర్స్ ఆధునికీకరణ హామీని ఎంపీ సిఎం రమేష్ నెరవేర్చాలి : సిపిఎం**

ప్రజాశక్తి-చోడవరం : గోవాడ సుగర్స్ పరిధిలోని రైతులు, కార్మికులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, ఫ్యాక్టరీ ఆధునీకీకరించి, పూర్వవైభవం తెస్తానన్న ఎంపీ సిఎం రమేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేసారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలోని సహకార, రంగానికే మోడల్‌గా ఉన్న గోవాడ సుగర్స్ నేడు ఆర్థిక సంక్షోభంలో పడి, . ఫ్యాక్టరీ మునగడ కూడా ప్రశ్నార్ధకంగా మారిందన్నారు..సీజన్లో 5.50లక్షల టన్నులు క్రషింగ్ జరిపే ఫ్యాక్టరీ ఇప్పుడు లక్ష టన్నులు ఆడలేని దుస్థితికి చేరిందన్నారు..అంతర్జాతీయ మార్కెట్లో మన పంచదారకు ఉండే డిమాండ్, ప్రస్తుతం దిగుమతుల దెబ్బకు ధరలు పతనం కావడంతో ఉత్పత్తి వ్యయం కూడా రావడం లేదన్నారు. దీంతో ప్రతి ఏటా అప్పులు చేసి రైతులకు పేమెంట్లు చేయాల్సిన స్థితికి ఫ్యాక్టరీని పాలక వర్గాలు దిగజార్చాయన్నారు. సహకార రంగంలో మిగిలిన ఏకైక ఫ్యాక్టరీకి కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ,లేకపోవడం దుర్మార్గమన్నారు..గత ప్రభుత్వం హయాంలో రూ 80 కోట్లు వివిధ రూపాల్లో ఫ్యాక్టరీకి రావడంతో కొంత ఓదార్పు కలిగినా, ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు. ఫ్యాక్టరీపై ఆధారపడి వెయ్యి కార్మిక కుటుంబాలు, 24 వేల రైతుల కుటుంబాలు ఎంపీ సిఎం రమేష్ ఇచ్చిన హామీ అమలుకు ఆశగా ఎదురుచూస్తున్నాయన్నారు.
ఫ్యాక్టరీలో క్రషింగ్ క్రమేణా తగ్గుతూ వస్తోందని ఇప్పటివరకు ఓవరాయిలింగ్ పనులు కూడా పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదన్నారు. దీనిపై ఈ నెలలో నిర్వహించే మహజనసభలో రైతులు ప్రశ్నించాలన్నారు. గత సీజన్లో టన్నుకు రూ.2919 చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ.2500 చొప్పున ఇచ్చారని, బకాయి పేమెంట్లుచేయాలని కోరారు. వరాహాపురం కాటా పరిధిలో పేమెంట్ కాలేదన్నారు. రైతులకు రావాల్సిన బకాయిలకు మరో రూ.10 కోట్లు అవసరమౌతుందని, వాటిని సమకూర్చి న్యాయం చేయాలని కోరారు.

## ముంపు పైర్ల పరిశీలన

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన బాధిత రైతులతో మాట్లాడారు. పంట, వాటి నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవఖండంలోకి నీరు పోయే అవకాశం లేకపోవటం కారణంగానే పొలాలు నీట మునిగిపోయాయని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. భవిష్యత్తులో ఇలా జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ మోహనరావు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బోరు నిర్మాణానికి శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న జెడ్‌పి చైర్మన్ సుభద్ర

ప్రజాశక్తి- వడ్డాది : వడ్డాది గ్రామంలో శ్మశానవాటిక వద్ద తాగునీటి బోరు నిర్మాణానికి. జిల్లా పరిషత్ చైర్మన్ జె.సుభద్ర బోరు నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్పీ నిధులు అధికంగా తాగునీటి వసతులకు, పాఠశాల భవనాల నిర్మాణానికి వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక జడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు.హైస్కూల్లో వసతులను పరిశీలించారు .తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జడ్‌పిటిసి దొండా రాంబాబు, వైసిపి నేతలు దొండా నారాయణమూర్తి, కోవెల జనార్ధనరావు పాల్గొన్నారు.

## 28న గోవాడ సుగర్స్ మహాజన సభ

ఎండి సన్యాసినాయుడు

ప్రజాశక్తి -చోడవరం : ఈనెల 28న గోవాడ సుగర్స్ మహాజనసభను ఫ్యాక్టరీ ఆవరణలో జరుపుటకు నిర్ణయించామని, దీనికి అనుగుణంగా జనరల్ బాడీ పుస్తకాలు పంపిణీకి సన్నాహాలు చేస్తున్నామని ఫ్యాక్టరీ ఎంపీ సన్యాసినాయుడు అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ, ఈ ఏడాది డిసెంబర్ నెలలో చక్కెర కర్మాగార క్రషింగ్ ప్రారంభమవుతుందన్నారు. 2023-24 క్రషింగ్ సీజన్‌కు గాను 170601.054 మెట్రిక్ టన్నుల చెరకు గానుగాట ఆడగా. టన్ను ఒక్కింటికి రూ. 2500 చొప్పు మొదటి విడతగా రూ. 42.65 కోట్లను చెరకు రైతు సభ్యులు 14791 మంది అకౌంట్లలో నేరుగా జమ చేశామన్నారు. చివరి విడతగా టన్ను ఒక్కింటికి ఇవ్వవలసిన రూ.419.75 మొత్తం రూ.7.16 కోట్లను చెల్లించేందుకు తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 2024-25 క్రషింగ్ సీజన్‌కు ఫ్యాక్టరీ పరిధిలో సుమారు 10వేల ఎకరాలలో ఉడుపు, కాశి తోటలో సాగవుతున్నాయన్నారు., అలాగే ఒక లక్ష 76 వేల టన్నులు క్రషింగ్ చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్నామన్నారు. దీనికి అనుగుణంగా సిబ్బందిని గురువారం నుండి రీకాల్ చేసి ఓవర్ హాలింగ్ పనులు ప్రారంభించి, శరవేగంగా చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ.ఇథనాల్ /డిస్టిలరీ ప్రాజెక్ట్ స్థాపించుటకు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం సహాయంతో తగు చర్యలకు సన్నాహాలు చేస్తున్నామని, ఇప్పటికే అందుకు అనుగుణంగా డీపీఆర్ తయారు చేశామన్నారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

## రూ.12లక్షల విలువ చేసే 17 తులాల బంగారం రికవరీ : ఎస్‌పి దీపిక

**ప్రజాశక్తి-.అనకాపల్లి :** అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో మూడు చోరీలకు పాల్పడిన ఇద్దరు నిందితులను ఈనెల 10న లంకెలపాలెం జంక్షన్‌లో అరెస్టు చేసి, రూ.12 లక్షల విలువచేసే 17 తులాల బంగారు వస్తువులను రికవరీ చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ దీపిక తెలిపారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, గతనెల 27న పరవాడ మండలం సాలాపువానిపాలెం గ్రామంలో వంటాకు ఎరుక నాయుడు ఇంటి తాళాలు పగలగొట్టి ఏడు తులాల బంగారం, 20 గ్రాముల వెండి వస్తువులు అపహరణకు గురైన కేసులో పరవాడ పోలీసులు, సిసిఎస్ పోలీసులు రెండు బందాలుగా ఏర్పడి క్లూస్ టీం సహకారంతో దర్యాప్తు చేపట్టి ఈనెల 10న లంకెల పాలెంలో నిందితులను అరెస్టు చేస్తున్నట్టు తెలిపారు. నిందితులు విశాఖపట్నం ఎగువ రెల్లి వీధి కి చెందిన వడ్డాది పోల రాజు, భీమునిపట్నం చేపల ఉప్పాడ కు చెందిన చినమన ఎల్లాజీ అరెస్టు చేసి దర్యాప్తు చేపట్టగా ఈ దొంగతనంతో పాటు గతంలో అనకాపల్లి పట్టణం, విజయనగరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలకు పాల్పడినట్టు అంగీకరించారు. ఈ మూడు నేరాలకు సంబంధించి 12 లక్షల విలువచేసే 17 తులాల బంగారు వస్తువులు రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ కేసు ఛేదించడంలో ప్రావీణ్యత కనబరిచిన పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్ మల్లికార్జునరావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కె అప్పలనాయుడు, ఎస్సై రమేష్, పరవాడ పోలీస్ సిబ్బందిని అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి దీపిక

## ఫార్మా ఉద్యోగి అదృశ్యంపై ఆందోళన

**ప్రజాశక్తి - పరవాడ:** జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో ఉన్న ఎడ్మిరాన్ లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీ ప్రొడక్షన్ మేనేజర్ రంది సూర్యనారాయణ (40) అదృశ్యమయ్యారని ఆయన కుటుంబసభ్యులు బుధవారం కంపెనీ ఎదుట ఆందోళన చేపట్టారు. మంగళవారం ఉదయం జనరల్ డ్యూటీకి వచ్చిన సూర్యనారాయణ,. కంపెనీ బయోమెట్రిక్ హాజరులో కంపెనీ లోపలికి వచ్చినట్టుగా నమోదయింది. విధులు ముగించుకొని బయటకు వచ్చే హాజరు పట్టికలో అవుట్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగి ఉపయోగించే వాహనం కూడా కంపెనీ వద్ద ఉండటంతో ఉద్యోగ కుటుంబ సభ్యులు బుధవారం కంపెనీ ఎదుట ఆందోళనకు దిగారు. ఉద్యోగ వివరాలు కంపెనీ యాజమాన్యం చెప్పకపోవడంతో స్థానిక పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కంపెనీ ఎదుట బైఠాయించి, కంపెనీకి డ్యూటీకి వచ్చిన ఉద్యోగి ఏమయ్యాడు? కంపెనీలో హాజర పట్టికలో ఇన్ అని చూపిస్తూ అవుట్ లేకపోవడంతో మరింత అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. యాజమాన్యం కూడా ఉద్యోగ అదృశ్యంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కొసమెరుపు.

రంది సూర్యనారాయణ

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు అవినాష్

అవినాష్‌ను అభినందిస్తున్న గురుకులం ప్రిన్సిపల్

**ప్రజాశక్తి-సబ్బవరం:** రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు స్థానిక అంబేద్కర్ గురుకులం పదో తరగతి విద్యార్థి యు. అవినాష్ ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. రామకృష్ణ తెలిపారు ఈ నెల 10న లంకెలపాలెంలో జరిగిన సబ్ జూనియర్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొని, విశాఖపట్నం జిల్లా తరపున విజయం సాధించి, ఈ నెల 14,15,16 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడన్నారు. అవినాష్‌ను ప్రిన్సిపాల్‌తోపాటు పిడి సిఎల్ఎన్ ప్రసాద్, పిఇటి, వి.సూర్యనారాయణ, సిబ్బంది అభినందించారు.

## నేడు ఎమ్మెల్యే, కలెక్టర్ పర్యటన

**ప్రజాశక్తి- కె.కోటపాడు :** స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ గురువారం మండలంలోని కింతాడ, ఆర్లి గ్రామాలనుపర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సబ్బి అప్పలరాజు ఆయా గ్రామాలను సందర్శించి, పారిశుధ్యంపై తగు చర్యలు తీసుకున్నారు. కింతాడలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.అక్కడ ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారుఆర్లి గ్రామంలో రోడ్లకు ఇరువైపులా పెరిగిన పొదలు, ముళ్ళ కంచెలను తొలగించాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ప్రసాద్,పాల్గొన్నారు.

## ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లపై చర్యలు తీసుకోండి

**ప్రజాశక్తి- అనకాపల్లి :** అనారోగ్యకర ఆహార పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జొన్నకోట చెన్న మూర్తి డిమాండ్ చేశారు. బుధవారం సీమాంధ్ర బీసీ సంఘం జిల్లా కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయన్నారు. నాసిరకం పదార్థాలతో, రుచికోసం హానికరమైన మసాలా పౌడర్స్, కెమికల్ కలర్స్ మోతాదుకు మించి వాడుతూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు, ఫుడ్ కార్పొరేషన్ అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో అనకాపల్లి టౌన్ వైస్ ప్రెసిడెంట్ చందాన కష్ణ, అనకాపల్లి టౌన్ సెక్రెటరీ పాల తీర్థపు రాజు, అనకాపల్లి జాయింట్ సెక్రెటరీ ద్వారపూడి కష్ణ, రేపాక బాల వరప్రసాద్, సుబ్బు, శేఖర్ పాల్గొన్నారు.

# కొనసాగిన కాంట్రాక్టు నర్సుల నిరసనలు

కెజిహెచ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంట్రాక్టు నర్స్‌లు

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** రాష్ట్రంలోని వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చేయాలంటూ నర్సుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో విశాఖలో చేపట్టిన నిరసనలు మంగళవారానికి ఆరో రోజుకు చేరుకున్నాయి. బుధవారం కెజిహెచ్, వన్‌టౌన్ వద్దగల విక్టోరియా ఆసుపత్రి వద్ద నిరసన ప్రదర్శనలు చేపట్టారు. సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యురాలు కె.సూర్యకళ మాట్లాడారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జిఒ నెంబర్ 115ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జి.శాంతమ్మ, కె.మణి, ఎస్.మురళీధర్, బి.భవాని, టి.రవి, పి.మాలతి, కె.పద్మశ్రీ, రేణుక, భారతి పాల్గొన్నారు.

**కాంట్రాక్టు నర్సుల ఆవేదనను అర్థం చేసుకోవాలి**

కాంట్రాక్టు నర్సుల ఆవేదనను అర్థం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మీడియాతో ఈ విషయమై మాట్లాడారు.

**చోడవరం :** జిఒ 115 రద్దుచేసి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేస్తూ బుధవారం చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి ముందు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు ఆందోళన చేపట్టారు. ఏళ్ల తరబడి తాము సేవలు అందిస్తున్న తమకు గుర్తింపు ఇవ్వకపోగా, తాజా జిఒతో తాము ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, ఆవేదన వ్యక్తం చేశారు. తమను రెగ్యులర్ చేసిఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు నీరజ, ఆర్ రమాదేవి, రేవతి, గంగాభవాని, రత్నం, గీత, పలువురు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్‌లు పాల్గొన్నారు.

# ఎస్‌సి వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం / దళిత సంఘాల నిరసన

**ప్రజాశక్తి-అనకాపల్లి :** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్ట్ తీర్పు రాజ్యాంగ విరుద్ధమని, దీనిపై పున్న సమీక్షించి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని అంబేద్కర్ ఇండియా మిషన్, వర్గీకరణ వ్యతిరేక జేఏసీ అనకాపల్లి జిల్లా టీమ్ సభ్యులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ ఇండియా మిషన్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం వర్గీకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగిన ప్రతిఘటన ఉద్యమానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎయిమ్ నాయకులు నేతల బోగేశ్, మీడియా కన్వీనర్ మెరుగు శేఖర్, వీర్రాజు, రెల్లి శ్రీను, జేఏసీ నాయకులు మర్రా చంద్ర శేఖర్, పావాడ సన్యాసిరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**దేవరాపల్లి :** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిఘటన ర్యాలీ నిర్వహించారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు, మండల నాయకులు కార్లి సాయి సుందరరావు, పతివాడ నాగభూషణం, పరవాడ అప్పారావు, వేచలపు గంగాధరరావు, మల్లేటి బుజ్జిలు, సబ్బవరపు మాలి బాబు, కంచిమాల అప్పారావు, తాడి ఏర్ని బాబు, కాళిదాసు, కన్నాబత్తుల రాజు, ఉల్లి శ్రీను, తెరపల్లి శ్రీరామ్, సబ్బవరపు దారప్ప, కొట్యాడ శంకర్, ఉల్లి పరుశురాం, గాలి కామరాజు పాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్:** షెడ్యూల్డ్ కులాలను వారికి మరింత ప్రాధాన్యతనిచ్చే లక్ష్యంతో ఉప వర్గీకరించే హక్కు రాష్ట్రాలకు ఉందని సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బహుజన సంస్థలు పిలుపునిచ్చిన నేపథ్యంలో స్థానిక అబీద్ సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాలు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అబీద్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేశారు.

# పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం

**ప్రజాశక్తి- మునగపాక:** స్థానిక జెడ్‌పి ఉన్నతపాఠశాల యాజమాన్య కమిటీ సమావేశం చైర్మన్ ఏ సూర్యచంద్ర రామారావు అధ్యక్షతన బుధవారం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం, చదువులో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి, తరగతి గదుల శుభ్రత, పరిశుభ్రత, తదితర అంశాలపై స్కూల్ కమిటీ ప్రత్యేక శ్రద్ధ కనబరిచేందుకు కృషి చేయాలని రామారావు కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ బొడ్డేడ గిరిజ, డైరెక్టర్లు పావని, మానస, లక్ష్మి, కష్ణవేణి, మంజుల, మహేశ్వరి, నాగార్జున పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న పాఠశాల యాజమాన్య కమిటీ ప్రతినిధులు

## రోడ్డు పనుల పరిశీలన

**ప్రజాశక్తి- అనకాపల్లి :** ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే నిలదీస్తామని అలాగే బాధ్యతగా వ్యవహరిస్తే అభినందిస్తామని ప్రజాసంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు స్పష్టం చేశారు. బుధవారం అండర్ బ్రిడ్జి నుంచి రైల్వే స్టేషన్ వరకు రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ రోడ్డులో పైపులైన్లు గోతుల వల్ల నెలకొన్న ఇబ్బందులపై ప్రజాసంఘాల ఐక్యవేదిక తరఫున నాలుగు సార్లు నిరసనలు ధర్నాలు చేశామని, ఎట్టకేలకు జీవీఎంసీ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేస్తున్నారన్నారు.రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతతో పనులుచేయాలని కాంట్రాక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చిన్ని యాదవ్,ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు,నటభూషణ్ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడా అప్పారావు, యాదవ సంఘం నాయకులు పల్లా దేవుళ్ళు,బ్రాహ్మణ సంఘం నాయకులు సాయిబాబు సామాజిక సేవకులు వేదుళ్ళ శంకర్ పాల్గొన్నారు.

## పోషకాహారంపై అవగాహన

**ప్రజాశక్తి -కశింకోట :** పోషకాహారంతోనే ఆరోగ్యం వస్తుందని తాళ్లపాలెం పిహెచ్‌సి డాక్టర్ యు.రమేష్ అన్నారు. బుధవారం మండలంలో అచ్చెర్ల అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసోత్సవాలలో నిర్వహించిన అవగాహనా సదస్సులో మాట్లాడుతూ, గర్భిణులు, బాలింతలు, పిల్లలు, కౌమార బాలకలు పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారణతోపాటు ఆరోగ్యం వస్తుందన్నారు. సెక్టర్ సూపర్‌వైజర్ పి. సుచరిత, ఆరోగ్య బోధకులు ఎస్. వి. ప్రసాద్, కె.ఎస్ఆర్. కె. జి .నరసింహారావు, ఎం. పి. స్థానిక అంగన్వాడీ కార్యకర్త కమలాదేవి , ఏ.ఎన్. ఎఎం. ఎస్. ధనలక్ష్మి, సిహెచ్ఒ ఎం.శ్యాం,ఆరోగ్య కార్యకర్త నాగేశ్వరరావు , ఎన్. బూషణం, పి. జాన్ పాల్గొన్నారు.

## పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి

**ప్రజాశక్తి-అనకాపల్లి :** పిల్లల పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలని ఎఎంఎఎల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయ బాబు అన్నారు. బుధవారం కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువులు, వారి ప్రవర్తన గురించి తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిరంజన్ కుమార్, కోఆర్డినేటర్స్ దాడి జగదీశ్వర్ రావు, ఏ ఎస్ ఎన్ మూర్తి, టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## దోమల నివారిణి పిచికారీ

**ప్రజాశక్తి -బుచ్చయ్యపేట :** వర్షాలకు ఎటువంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలులో భాగంగా బుధవారం మండలంలో దిబ్బిడిలో దోమల నివారణ మందును స్ప్రేయింగ్ చేశారు. ఇంటింటికి, వీధుల్లో, కాలువల్లో దోమలు మందు స్ప్రేయింగ్ చేసారు. ప్రజలు సహకరించి వినియోగించుకోవాలని తద్వారా దోమల వ్యాప్తి తగ్గి జ్వరాలు ప్రబలకుండా ఉంటాయని సర్పంచ్ అన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

మహాలక్ష్మినాయుడును పరామర్శిస్తున్న అదీప్‌రాజ్

**ప్రజాశక్తి-సబ్బవరం :** మండలంలోని రాయపుర అగ్రహారం గ్రామానికి చెందిన సర్పంచ్ పిల్లల అప్పల నాయుడును మంగళవారం గ్రామానికి చెందిన నంబారు మహాలక్ష్మి నాయుడు రాళ్లతో దాడి చేయడం తో సర్పంచ్ తలకు బలమైన గాయమైంది. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వైసీపీ నేతలు చొక్కాకుల వెంకటరావు, చొక్కాకుల గోవింద్, గండి రవి కుమార్ బుధవారం సర్పంచ్ పిల్లల అప్పల నాయుడును పరామర్శించారు. గొడవకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసు కున్నారు.కార్యక్రమంలో వైసీపీ నేతలు బోకం రాము నాయుడు,కర్రి బాబు, మోపాడ అప్పారావు,సబ్బవరపు నారాయణ మూర్తి, యడ్ల నాయుడు, యర్ర శ్రీనివాసరావు, కోటాన వెంకటరమణ,పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు - సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

**ప్రజాశక్తి -నర్సీపట్నంటౌన్:** ముఠా, సంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నంలో ఎన్‌టిఆర్ స్టేడియంలో కార్మిక సంఘం సమావేశం ప్రెసిడెంట్ రుత్తల గోవింద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ, అసంఘటిత, ముఠా కార్మికులు సుమారు 300మంది నర్సీపట్నంలో ఎన్నో ఏళ్ళుగా హమాలీ పనులు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. కార్మికులు చేస్తున్న పనులతో ప్రభుత్వాన్నికి కోట్ల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. కాని, కార్మికులకు మాత్రం జీవిత భరోసా లేదని, ప్రమాద బీమా, పెన్షన్, ఇళ్ళు మంజూరు, పిల్లలు చదువుకు ప్రత్యేక ఋణ సదుపాయం వంటి సదుపాయాలు ఏమీ లేవని తెలిపారు. అంఘటిత కార్మికులను సమగ్ర చట్టం చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన కార్మికులకు అందించే సహాయం తప్ప ప్రభుత్వం ఏమీ ఇవ్వడంలేదన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించుచున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నుల భారం పెంచుతుంటే కార్మికులు ఏ విధంగా బతుకుతారని ప్రశ్నించారు. సమస్యలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి అడిగర్ల రాజు, నానాజీ, అప్పారావు, రాము, సత్తిబాబు, సాంబ, నాగేశ్వరరావు, కొండ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వరరావు, కార్మికులు

మాట్లాడుతున్న ఎంపిడిఒ దేవిడ్‌రాజు

## గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు

**ప్రజాశక్తి-గొలుగొండ:** మండలంలోని కొత్తఎల్లవరం గ్రామ పంచాయతీ కరక గ్రామంలో సర్పంచ్ కొల్లు రాంబాబు అధ్యక్షతన ప్రధానమంత్రి జన్ మన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డేవిడ్‌రాజు మాట్లాడుతూ, పీఎం జన్ మన్ పథకం ద్వారా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి సంపూర్ణ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ సుధాకర్ బదిలీ

**ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ :** టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్ అచ్యుతాపురం బదిలీ అయ్యారు. నర్సీపట్నం టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ గా ఉత్తమ సేవల అందించి హోం శాఖ మంత్రి అనిత. కలెక్టర్ చేతుల మీదగా ఉత్తమ పోలీస్ అవార్డు ఇటీవల స్వీకరించారు. నర్సీపట్నంలో లాండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా ఎన్నికల్లోను, గంజాయి స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, దొంగలను పట్టుకోవడంలోనూ చాకచక్యంగా వ్యవహరించి పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ అప్పలనరస

## జల జీవన్ మిషన్ పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-నక్కపల్లి:** మండలంలోని మత్స్యకార గ్రామమైన రాజయ్యపేట దాగూర్ కాలనీలో జలజీవన ఫేస్ -2 పనులను బుధవారం సర్పంచ్ పిక్కి అప్పల నరస చేతుల మీదుగా ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో నాయకులు పిక్కి పైడితల్లి, వార్డ్ మెంబర్ మైలపల్లి మహేష్ బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి

**ప్రజాశక్తి -కోటవురట్ల:** గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగు పడాలంటే సంపద సృష్టి కేంద్రాలను వినియోగంలోకి తీసుకు రావాలని జిల్లా కోఆర్డినేటర్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె మండలంలో ఎండపల్లి, జల్లూరు, అన్నవరం, లింగాపురం, బికేపల్లి గ్రామాలలో సందర్శించారు. ఆయా గ్రామాల్లో కేంద్రాలను పరిశీలించిన ఆమె మండల వ్యాప్తంగా నిర్మాణాలు పూర్తయిన వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్టోబర్ రెండు నాటికి వినియోగంలోనికి తీసుకురావాలని కార్యదర్శులకు సూచించారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పట్ల ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే కంపోస్టు ఎరువులు తయారవుతున్న వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు నరసింహ, సంతోషి పాల్గొన్నారు.

సిబ్బందితో మాట్లాడుతున్న నాగలక్ష్మి

పంచకర్లతో నేతలు

## పంచకర్లను కలిసిన నేతలు

**ప్రజాశక్తి-గొలుగొండ:** జనసేన పార్టీ విశాఖ జిల్లా రూరల్ అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును బుధవారం గొలుగొండ మండల జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో కొన్ని గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణదేవిపేట ఉప సర్పంచ్ సహదేవుడు, మాజీ ఎంపీటీసీ రుత్తల నాగేశ్వరరావు, లింగంపేట ఉప సర్పంచ్ సత్యనారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ అనిశెట్టి గోపి, జనసేన నాయకులు చిన్ని, ఎర్ర ప్రసాద్ పాల్గొన్నారు.

# అటవీ అమరవీరులకు ఘన నివాళి

**ప్రజాశక్తి-గొలుగొండ:** మండలంలోని కృష్ణదేవిపేట అటవీ కార్యాలయం వద్ద జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి సుంకర వెంకటరావు, డీఆర్వో సత్యనారాయణ అమరవీరులకు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రేంజర్ మాట్లాడుతూ, ఎందరో అటవీ అధికారులు, సిబ్బంది విధి నిర్వాహణలో ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్, గార్డులు, వాచర్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది


నివాళి అర్పిస్తున్న నాయకులు

## కర్రి పార్వతమ్మకు నివాళి

**ప్రజాశక్తి-అచ్యుతాపురం:** తిమ్మరాజుపేట గ్రామానికి చెందిన కర్రీ పార్వతమ్మ అకాల మృతికి టిడిపి ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మరాజుపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన సంతాప సభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులైన కర్రీ ఆదినారాయణ, కర్రీ గణేష్, ఆదిబాబు, ఆడారి నర్సింగరావు తదితరులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, మాజీ జడ్పిటిసి సభ్యుడు జనపరెడ్డి శ్రీనివాసరావు, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు జె నర్సింగరావు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి భీమర శెట్టి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఎస్ భాగ్యలక్ష్మీ బాపు నాయుడు నివాళులు అర్పించారు.

# ఉద్దండపురం హైస్కూల్‌లో వైద్య శిబిరం

### పోషకాహారంపై అవగాహన

**ప్రజాశక్తి-నక్కపల్లి:** మండలంలో ఉద్దండ పురం హైస్కూలులో బుధవారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు డి.సత్యారావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించారు. మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 186 మంది విద్యార్థులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం రక్త నమూనాలను సేకరించారు. విద్యార్థులు ఆరోగ్య పరంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంపై అవగాహన కల్పించారు.

విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

సేకరణ చేపడుతున్న సిబ్బంది

## వెలుగు ఆధ్వర్యాన బియ్యం, నగదు సేకరణ

**ప్రజాశక్తి-ఎస్.రాయవరం:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం వెలుగు యానిమేటర్స్ తమ వంతు సాయం అందించేందుకు కృషి చేశారు. కొరుప్రోలు గ్రామంలో బిసి కాలనీలో వెలుగు యానిమేటర్స్ రాష్ట్ర అధ్యక్షురాలు చిలువూరి రూపాదేవి నేతృత్వంలో బియ్యం, నగదు విరాళాలు సేకరించారు. సుమారు అరవై కేజీల బియ్యం, మూడు వేల రూపాయల నగదును సేకరించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు మండలశాఖ అధ్యక్షుడు చల్లపల్లి రాజేష్, ప్రసాద్, పద్మ, సత్తిబాబు, విజయ, ప్రమీల, దేవి పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు విశ్రాంతి భవనం నిర్మించాలి

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** విశాఖ నగరంలో సుమారు మూడు లక్షల మందికిపైగా వయోవృద్ధులు ఉన్నారని, వారి వినోదం, కాలక్షేపం, విశ్రాంతి కోసం ఒక విశాలమైన భవనం అవసరమని నాగార్జున యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.బాలమోహన్ దాస్ అన్నారు. విశాఖ జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ కలయిక అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. సుమారు 350 మందికిపైగా సీనియర్ సిటిజన్లు హాజరైన ఈ కార్యక్రమానికి ఆచార్య బాలమోహన్ దాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నగరంలో వయో వృద్ధుల సంఘం విశ్రాంతి భవనం కోసం అభ్యర్థించగా బీచ్‌లో దాదాపు 1600 గజాల స్థలాన్ని కేటాయించి, అందులో రూ.ఆరున్నర కోట్ల వ్యయంతో సువిశాల ప్రాంగణాన్ని నిర్మించవలసిందిగా వుడా అధికారులను ఆదేశించారని గుర్తుచేశారు. దానికి అనుగుణంగా వుడా 1560 గజాల స్థలాన్ని బీచ్ రోడ్డులో కేటాయించి అందులో భవన నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిపిందని, ఆనాటి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, బొత్స సత్యనారాయణ, కన్నా లక్ష్మీనారాయణలు ఆ కార్యక్రమంలో పాల్గొని శంకుస్థాపన చేశారని తెలిపారు. అనంతరం వుడా అధికారుల వైఖరి కారణంగా అక్కడ భవన నిర్మాణం జరగకపోగా, ఆ ప్రాంతం చెత్తకు నిలయంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు. శంకుస్థాపన చేస్తున్న మంత్రుల ఫొటోలను కూడా ఆయన తీసుకువచ్చి సభికులకు చూపించారు. భవన విషయమై వుడా ఉన్నతాధికారులు ఎవరూ స్పందించలేదని, సీనియర్ సిటిజన్ల సంఘాలు పదేపదే చేస్తున్న విజ్ఞప్తులకు విలువలేకుండా పోయిందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంఘం అధ్యక్షులు కె.మంగపతి మాట్లాడుతూ నగరంలో వయోవృద్ధులకు సంబంధించి అనేక సంఘాలు ఉన్నాయని, వారంతా సంఘటితమై సీనియర్ సిటిజన్లకు ఎటువంటి కష్టం కలుగకుండా కృషి చేయాలని కోరారు. సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ పి.కె.జోష్ మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు ఎక్కువమంది సీనియర్ సిటిజన్లు స్పందించడం ఆనందకరమని, భవిష్యత్తులో మరిన్ని సంఘటిత కార్యక్రమాలు నిర్వహించాలనే ఉత్సాహం కలుగుతోందని అన్నారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం సాయంత్రం 4 వరకు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ప్రఖ్యాత మెజీషియన్ కలిగొట్ల రవిశంకర్ చేసిన మ్యాజిక్ ఆహూతులను ఆకట్టుకుంది. రైల్వే న్యూకాలనీలో గల ఆరిజన్ ప్రకృతి చికిత్సా కేంద్రం వైద్యులు డాక్టర్ జ్యోష్న అనేక ఆరోగ్య చిట్కాలు చెప్పి సభికుల మన్ననలు పొందారు. వి డెంటల్ హాస్పిటల్ నిర్వాహకులు రమేష్ పలువురు సీనియర్ సిటిజన్లకు అభినందన పూర్వక బహుమతులు అందజేశారు. మరో మూడు నెలల్లో ఇటువంటిదే మరొక విస్తృతమైన మీట్-గ్రీట్-ట్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పలువురు కోరారు.

కార్యక్రమంలో పాల్గొన్న బాలమోహన్‌దాస్, సీనియర్ సిటిజన్లు

# పర్యాటక ప్రాంతాల్లో తాగునీటి శుద్ధి యంత్రాల ఏర్పాటు

**ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ:** కైలాసగిరి, తెన్నేటి పార్క్, వుడా పార్కులకు విచ్చేస్తున్న పర్యాటకుల సౌకర్యార్థం దివీస్ లాబొరేటరీస్ సహకారంతో ఏర్పాటు చేసిన పూర్తి ఆధునిక నీటి శుద్ధి యంత్రాలను బుధవారం ఉదయం స్థానిక శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీభారత్, మెట్రోపాలిటన్ కమీషనర్ కెఎస్ విశ్వనాథన్, చేతుల మీదుగా ప్రారంభించారు. దివిస్ లాబొరేటరీస్ ఒక్కో ప్లాంట్‌కు రూ 16,80,000 వెచ్చించి శుద్ధి చేసిన నీరు కూలర్ తో అందించే సామర్థ్యం తాగు నీటి యంత్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఎంపి. శ్రీభరత్ మాట్లాడుతూ, పార్కుల్లో కనీస సౌకర్యాల కల్పనలో భాగంగా మరింత సహకారం అందించాలని, వీలైతే విఎంఆర్డిఏ కోరిన విధంగా పర్యాటకులకు మరుగుదొడ్లు ఏర్పాటు కోసం కూడా దివీస్ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివీస్ ల్యాబ్స్ జనరల్ మేనేజర్ వై.యస్. కోటేశ్వరరావు, విఎంఆర్డిఏ కార్యదర్శి దాట్ల కీర్తి, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ఎస్ఈ బలరామరాజు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, రేంజ్ ఆఫీసర్లు శ్యామల, శివానీ కార్యనిర్వహక ఇంజినీర్లు రాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎంపీ శ్రీ భరత్

# ముగిసిన దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు

**ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ:** ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు శాఖ, అభ్యుదయ రచయితల సంఘం సంయుక్తంగా ఆంధ్ర విశ్వ కళా పరిషత్ టి ఎల్ ఎన్ సభా హాల్లో రెండు రోజులపాటు నిర్వహించిన కళా ప్రపూర్ణ దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలు బుధవారం ముగిసాయి. ప్రజల కోసం, ప్రజల పక్షాన దాశరథి సాహితీ పోరాటం, సాయుధ పోరాటం చేశారని, ఆయనకంటూ వ్యక్తిగత జీవితం లేదని వక్తలు పేర్కొన్నారు. అరసం తెలంగాణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాపోలు సుదర్శన్ దాశరథి కథలు - సమాలోచనలు అంశంపై మాట్లాడుతూ దాశరథి 13 కథలు రాసారని, 13వ కథ స్వాతి చినుకులు శ్రీకాకుళం కథా నిలయంలో లభించిందని తెలిపారు. 1948 సెప్టెంబర్ 11న హైదరాబాదులో నిజాం కి వ్యతిరేకంగా పోలీసు చర్య ప్రారంభమైందని, సరిగ్గా అదే రోజున నిజాంకి వ్యతిరేకంగా పోరాటం చేసిన దాశరథి శత జయంతి ఉత్సవ సభ విశాఖలో జరుగుతోందని అన్నారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో జైలుకెళ్లిన దాశరథి జైలులో ఎంతో కఠిన జీవితం గడిపారని చెప్పారు. అరసం కార్యనిర్వాహక కార్యదర్శి జిఎస్ చలం మాట్లాడుతూ, దాశరథి తన జీవితంలోని ముఖ్య ఘట్టాలను యాత్రా స్మృతి పేరుతో రాసారని చెప్పారు. అందులో ఆయన జైలు జీవిత అనుభవాలే ఎక్కువ ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విశాలాంధ్ర జాతీయ దినపత్రిక సంపాదకులు ఆర్.వి. రామారావుకు పురిపండా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ ఏ. ఈశ్వరమ్మ, ఏయూ గౌరవ ఆచార్యులు వెలమల సిమ్మన్న విశ్రాంత ఆచార్యులు డాక్టర్ డివి సూర్యరావు ,ఎస్ ఎమ్ ఇక్బాల్ ఆచార్య చందు సుబ్బారావు, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఏ నరసింహారావు, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, విశాఖ జిల్లా కార్యదర్శి సిఎన్ క్షేత్రపాల్, విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ హనుమంతరావు పాల్గొన్నారు.

# తాటి తీగల తయారీలో రైతులు

**ప్రజాశక్తి -బుచ్చయ్యపేట:** మండలంలోని పలు గ్రామాల్లో ప్రకృతి సిద్ధంగా తాటి చెట్ల నుండి లభించే తాటి పండ్లను సేకరించి కుప్పలుగా పోసి తీగల పాతరలు వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా తాటి చెట్లకు వేసవికాలంలో తాటికాయలు కాస్తూ ఉంటాయి. తాటి కాయలను వేసవికాలంలో వేసవి నుండి ఉపశమనానికి ప్రజలు తింటూ ఉంటారు. ముదిరిపోయిన తాటి కాయలు ఆగస్టు సెప్టెంబర్ నెల నాటికి పండ్లుగా మారుతాయి. ఈ పండ్లు చెట్ల నుండి రాలీ తాటి చెట్ల కింద కుప్పలుగా పడి ఉంటాయి. పంట పొలాల్లో ఈ తాటి పండ్లను రైతులు సేకరించి పోగులుగా పోసి తీగల పాతర లు వేస్తారు. ఒక్కొక్క తాటిపండు నుండి రెండు మూడు మొలకలు వస్తాయి. ఇది భూమిలోనే పెరగడంతో తీగలగా పిలుస్తారు. డిసెంబర్ ఆఖరు జనవరి మొదటి నాటికి తీగల సిద్ధమవుతాయి. సహజ సిద్ధంగా తీగలను ప్రజలు ప్రీతిపాత్రంగా తింటారు. గత కొద్ది రోజులుగా మండలంలో గల పలు గ్రామాల్లో రైతులు తీగల పాతర్లను వేస్తున్నారు.

తాటి పాతరను వేస్తున్న మహిళ

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

## అక్టోబర్ 2న రక్తదాన శిబిరం

**ప్రజాశక్తి -వడ్డాది:** రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని ఉత్తరాంధ్ర రక్తదాన ప్రచారకర్త వినోద్ బాలు కోరారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా అమ్మ హెల్పింగ్ హాట్స్ సంస్థ ఆధ్వర్యంలో వడ్డాది హైస్కూల్ లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వడ్డాదిలో సంబంధింత పోస్టర్లను ఆవిష్కరించారు. ఇప్పటివరకు వెయ్యికి పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించామని ఆయన అన్నారు. ఈ క్యాంపులో వెయ్యి యూనిట్లు బ్లడ్ సేకరణ లక్ష్యంగా ప్రజలకు చైతన్యం పరుస్తున్నామన్నారు. 2022లో 673 రక్త యూనిట్లు సేకరించాని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

తవ్విన రోడ్డును చూపుతున్న గ్రామస్తులు

## రోడ్ల తవ్వకాలపై గ్రామస్తుల ఆగ్రహం

**ప్రజాశక్తి -కోటవురట్ల:** మండల కేంద్రంలో ప్రధాన రహదారి సీతారామరాజు నగర్ వర్షపు నీరుతో లింగాపురం చెరువు నీరు ప్రతి ఏటా ముంపునకు గురికావడంతో ప్రధాన రహదారులను పంచాయతీ అధికారులు, నాయకులు తవ్వి నీటిని మళ్లించడంతో్ల తీవ్ర ఇబ్బందులు తలెత్తడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు తవ్విన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు అధికారుల తీరుపట్ల అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో సీతారామరాజు నగర్ వద్ద కాలనీకి వెళ్లే రెండు రోడ్లను తవ్వి నీటిని మళ్ళించారన్నారు. వాస్తవానికి ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టారని, వాటిని తొలగించకపోవడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలను తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కాలనీవాసులు కోరారు.

నగదును అందేస్తున్న డెయిరీ మేనేజర్

## పశు బీమా పరిహారం అందజేత

**ప్రజాశక్తి -అచ్యుతాపురం:** గొల్లలపలెం గ్రామంలో ఇటీవల పాడి రైతు ఆవు మృతి చెందడంతో పశు బీమా పథకంలో భాగంగా అతనికి 20 వేలను హెరిటేజ్ డైరీ మేనేజర్ కోండ్రపు శేషు చేతుల మీదుగా అందజేశారు. గొల్లలపాలెం గ్రామంలో బుధవారం పాడి రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెరిటేజ్ డైరీలో పాలు సరఫరా చేసే రైతులకు, పాడి పశువులకు బీమా సదుపాయం ఉంటుందని శేషు తెలిపారు. హెరిటేజ్ డైరీలో పాలు సరఫరా చేసే పాడి పశువులకు బీమా ప్రిమియంలో రాయితీ సదుపాయం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షుడు ఎం అప్పలరాజు, కె.వరలక్ష్మి, ఎం.అప్పలనాయుడు, ఎం వెంకు నాయుడు, ఎస్.వెంకటలక్ష్మి ఎం.రాము పాల్గొన్నారు.

అభినందిస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

## క్రీడాకారులకు ఎమ్మెల్యే సత్కారం

**ప్రజాశక్తి -అచ్యుతాపురం :** రాజమండ్రిలో నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలైన క్రీడా కారులను బుధవారం అచ్యుతాపురం ఎస్‌టిబిఎల్‌లో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సత్కరించారు. విజేతలైన క్రీడాకారులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిశారు. పోటీలలో పతకాలు సాధించిన విజేతలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ అండ్ బాక్సింగ్ క్లబ్ కోచ్ డి హరీష్, ఆర్ వెంకట్, ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చైర్మన్‌గా ప్రసాద్

**ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ :** శ్రీ గౌరీ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన పాలకవర్గం ఎన్నికలు బుధవారం జరిగాయి. సొసైటీ చైర్మన్‌గా చదరం డివివి ప్రసాద్, వైస్ చైర్మన్‌గా ఆడారి నూకరాజు, ట్రెజరర్ కం ఎమ్‌డిగా ఆడారి సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో సొసైటీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పెంటకోట సంజీవరావు నాయుడు, శరగడం సత్యనారాయణ, మాదేటి అప్పారావు, యల్లపు రాజేశ్వరరావు, ఆళ్ల వెంకటేశ్వరరావు, యల్లపు కొండలరావు పాల్గొన్నారు.